# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

భక్తుల కొంగు బంగారం సూగూరు ఆంజనేయస్వామి


ఏలూరు | సంపుటి:01 | సంచిక:96 | గురువారం | ఏప్రిల్ 03, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana






# టీటీడీ సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలి

-తిరుమలలో సేవలు బాగుంటే ప్రభుత్వానికీ మంచి పేరు వస్తుంది
-అభివృద్ధి పనుల పేరుతో డబ్బులు ఇష్టారీతిన ఖర్చు పెట్టొద్దు
-టీటీడీలో మనం ధర్మకర్తలం, నిమిత్తమాత్రులం మాత్రమే
-వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా టీటీడీని తీర్చిదిద్దాలి
-అనుభవజ్ఞుల పేరుతో అవసరం లేకపోయినా పాతవారిని ఇంకా కొనసాగించ వద్దు
-త్వరలో JEO, CVSO, SVBC చైర్మన్, BIRRD డైరెక్టర్ల నియామకం
-ప్రక్షాళన వందశాతం జరగాల్సిందే...ఏ స్థాయిలోనూ మినహాయింపులు లేవు
-అలిపిరిలో భక్తుల కోసం బేస్‌క్యాంప్ నిర్మాణం...60 అనుబంధ దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
-ప్రతిసేవపై భక్తుల ఫీడ్‌బ్యాక్...త్వరలో వాట్సాప్ సేవలు
-సచివాలయంలో నిర్వహించిన తిరుమల తిరుపతి దేవస్థానంపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు అందించే సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలని, భక్తుల మనోభావాలకు, ఆలయ పవిత్రతకు పెద్దపీట వేసేలా ప్రతి కార్యక్రమం, నిర్ణయం ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమగ్రంగా సమీక్ష చేశారు. భక్తులకు అందించే సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై సీఎం సమీక్షించారు. దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా సమావేశంలో చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమయాలతో పాటు చేపట్టిన చర్యలు,

మిగతా 2లో

# తప్పుడు ప్రచారం చేస్తే వదిలిపెట్టం

## లోకేశ్ వార్నింగ్

-ప్రకాశం జిల్లాలో సీబీజీ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ కార్యక్రమం
- భూమిపూజలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్, రిలయన్స్ ప్రతినిధులు

ప్రజాభూమిప్రతినిధి,ప్రకాశం జిల్లా

చంద్రబాబు అనే ఒక బ్రాండ్‌తో రాష్ట్ర రూపురేఖలనే మారుస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు. కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుపై అనవసర విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. మంచి పని కోసం ఇక్కడికి వచ్చానని ప్రకాశం జిల్లాకు ప్లాంట్ తీసుకొచ్చానని చెప్పారు. తప్పుడు ప్రచారం చేసిన వారిని వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. వారిని రెడ్‌బుక్‌లో పేరు ఎక్కించి పని పడతామని హెచ్చరించారు. ప్రకాశం జిల్లాలో పీసీపల్లి మండలం దివాకర పల్లిలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ (సీబీజీ) శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అంతకుముందు రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్‌కు లోకేశ్ భూమి పూజ చేశారు. బయో ఫ్యూయల్ ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది. ప్రాజెక్టు కోసం రిలయన్స్ సంస్థ రూ.65,000ల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ నిధులతో మొత్తం 500 సీబీజీ ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా సుమారు 2.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభి స్తాయి. ఈ ప్లాంట్ల ద్వారా వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి హరిత, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ప్రతి కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ రోజుకు 22 టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంటుంది. నిరుపయోగంగా ఉన్న దాదాపు 5 లక్షల ఎకరాల భూమిని ఎనర్జీ ప్లాంటేషన్ కోసం వినియోగించనున్నారు.'ఏపీలో గత ఐదేళ్లు విధ్వంస పాలన సాగింది. ప్రకాశం జిల్లాకు గత ప్రభుత్వం ఏమీ చేయకపోగా ఉన్న కంపెనీలను తరిమేసింది. వాటాలు ఇవ్వలేదని రాష్ట్రం నుంచి పరిశ్రమలను తరిమేసిన పరిస్థితి చూశాం. ప్రకాశం జిల్లాకు పేపర్ మిల్లు తీసుకొస్తే దాన్ని వైఎస్సార్సీపీ సర్కార్ తరిమేసింది. వైఎస్సార్సీపీ హయాంలో తీసుకొచ్చిన ఒక్క కంపెనీ పేరైనా చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఇప్పటివరకు రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలన్నది ప్రభుత్వ ఆలోచన. బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నాం. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నందుకు గర్వంగా ఉంది' అని లోకేశ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఇప్పటికే లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టామని రిలయన్స్ ప్రతినిధి త్రిపాటి తెలిపారు. ఏపీలో పలుచోట్ల బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ మేరకు అనంత్ అంబానీ పంపిన సందేశాన్ని ఆయన చదివి వినిపించారు. రెండేళ్లలో ఈ ప్రాంతం రూపురేఖలు మారనున్నాయని త్రిపాటి వివరించారు.



# వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ: అమిత్ షా



న్యూఢిల్లీ: వక్ఫ్ బిల్లుకు మెజారిటీ వర్గాల మద్దతు ఉందని.. వక్ఫ్ బిల్ల అంశంపై విపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. వక్ఫ్ బిల్లుపై మైనార్టీల్లో అపోహలు సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ అని ఆయన పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగబద్ధమే అని చెప్పారు. కొన్ని పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నాయని దుయ్యబట్టారు.తెలంగాణ, హరియాణా, యూపి వంటి అనేక రాష్ట్రాల్లో వక్ఫ్ భూములపై కేసులు ఉన్నాయని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను ప్రార్థన, ధార్మిక కార్యక్రమాలకు వినియోగిస్తే.. ఎలాంటి ఇబ్బంది లేదు కానీ.. అక్రమాలకు ఉపయోగిస్తేనే.. చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తులను అడ్డుపెట్టుకొని కొందరు వందల కోట్లు సంపాది స్తున్నారని అన్నారు. వక్ఫ్ ఉన్నది పేద ముస్లింల కోసమని.. దొంగల కోసం కాదని పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లు ముస్లింలకు మేలు చేసేదే తప్ప కీడు చేసేది కాదని అన్నారు. ఈ బిల్లులో ముస్లిమేతరులకు చోటు లేదని.. వక్ఫ్ ఆస్తుల సక్రమ వినియోగానికి తోడ్పడుతుందని.. వక్ఫ్‌లో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తుందని స్పష్టం చేశారు.

# తల్లి,కూతుళ్ల పై ప్రేమోన్మాది దాడి తల్లి మృతి

2

# మాజీ సీఎం లాలూకు అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు



బిహార్ :మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అస్వస్థతకు గురయ్యారు. బుధవారం పాట్నా విమానాశ్రయానికి తరలిస్తుండగా ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి తరలించారు. సాయంత్రం 4.05 గంటలకు ఢిల్లీకి ఎయిర్ ఇండియా విమానం ఎక్కాల్సిన ఆయనను పాట్నాలోని పరాస్ ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలుస్తోంది.

# మీ తెగువకు..స్ఫూర్తికి హ్యాట్సాప్

-వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్
-రాజకీయాలలో విలువలు, విశ్వసనీయత ఉండాలని గట్టిగా నమ్మిన వ్యక్తిని నేను
-పార్టీలో కూడా అలాగే ఉండాలని ఆశించాను
-మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది
-ప్రజా ప్రతినిధులను అభినందించిన వైయస్ జగన్
-ఇటీవల 57 చోట్ల ఉపఎన్నికలు జరిగితే 39 చోట్ల వైయస్ఆర్‌సీపీ గెలిచింది
-వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు గొప్ప తెగింపుతో గెలిపించారు
-కూటమి ప్రభుత్వ బెదిరింపులు, ప్రలోభాలకు తలొగ్గలేదు
-పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులను ప్రశంసించిన మాజీ సీఎం వైయస్.జగన్.



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

`మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని. నేను అలాగే ఉంటాను, పార్టీ కూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను. ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హ్యాట్సాఫ్` అంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం వైయస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతనిధులను అభినందిస్తూ.. కూటమి ప్రభుత్వంపై ఎలా పోరాటం చేయాలో దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా వైయస్ జగన్ ఏమన్నారంటే..

ఇవాళ మీ అందరినీ చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. కారణం రాజకీయాలలో ఎప్పుడూ విలువలు, విశ్వసనీయత ఉండాలని చాలా గట్టిగా నమ్మిన వ్యక్తిని నేను. నేను అలాగే ఉంటాను. పార్టీ కూడా అలాగే ఉండాలని మొట్టమొదట నుంచి ఆశించాను. మీ అందరూ చూపించిన తెగువకు, స్ఫూర్తికి మీ అందరికీ హ్యాట్సాఫ్. మొన్న జడ్పీ,ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో ఆప్షన్ సభ్యులు, ఉప సర్పంచ్ స్థానాలు కలిపి దాదాపు 57 చోట్ల ఉప ఎన్నికలు జరిగితే 7 చోట్ల అధికార పార్టీకి గెలిచే పరిస్థితి లేక ఎన్నికలు వాయిదా వేశారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## పలాసలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్

ప్రజాభూమి పలాస;

పలాస టిడిపి కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే శిరీష ప్రజా దర్బార్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలకు సంబంధించి అర్జీలు సమర్పించారు. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి తక్షణమే



వాటిని పరిష్కరించాలని ఆదేశించారు రెవెన్యూపర మైన సమస్యలను స్థానిక తహసిల్దార్ మాట్లాడి పరిష్కరిస్తారని పలువురికి హామీ ఇచ్చారు



## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే గౌతు శిరీష పరామర్శ

ప్రజాభూమి పలాస:

సముద్రంలో గల్లంతైన వజ్రపు కొత్తూరు మండలం మంచినీళ్ల పేట గ్రామానికి చెందిన ముత్యకారుల మృతదేహాలు బుధవారం ఉదయం అక్కుపల్లి టోకులు పాడు బీచ్ వద్ద ఒడ్డుకు కొట్టుకొచ్చాయి ఏప్రిల్ 1వ తేదీన నలుగురు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళగా బోటు తిరగబడి ప్రమాదం జరిగింది ఇందులో ఇద్దరు మత్యకారులు ప్రాణాలతో ఒడ్డుకు చేరుకోగా భంగ ధనరాజు వంక కృష్ణ గల్లంతే మృతి చెందారు దీంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి విషయం తెలుసుకున్న పలాస ఎమ్మెల్యే గౌత శిరీష ఘటన స్థలానికి చేరుకున్నారు వృద్ధుల కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రభుత్వపరంగా బాధిత కుటుంబాలకు 10 లక్షల చొప్పున ప్రభుత్వ ఎక్స్ గ్రేషియా ఇస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రకటించారు తక్షణమే స్పందించి పరిహారం ప్రకటించిన సీఎం చంద్రబాబు మంత్రి అచ్చం నాయుడు కి హామీ కృతజ్ఞతలు తెలిపారు బుధవారం బాధ్యత కుటుంబాలను ఆమె పరామర్శించి అండగా ఉంటామని భరోసానిచ్చారు



## టీటీడీ సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలి

మొదటిపేజీ తరువాయి

వాటి ఫలితాలపై అధికారులు నివేదించారు. 9 నెలల కాలంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకు వచ్చిన మార్పులపై అధికారులు వివరించారు. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లు, అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించి సీఎం పలు సూచనలు చేశారు. అవసరమైన పనులే చేయండిఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ "తిరుమల దేవాలయంలో సేవలు బాగుంటే ప్రభుత్వానికీ మంచి పేరు వస్తుంది. గత ప్రభుత్వానికి నేటికీ ఇప్పటికే మార్పు కనిపించింది. అయితే ఆ మార్పు 100 శాతం ఉండాలి. అప్పుడే భక్తుల, ప్రజల అంచనాలను మనం అందుకోగలం. పెరుగుతున్న రద్దీ నేపథ్యంలో వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా టీటీడీని తీర్చిదిద్దాలి. ఏ పనులు అవసరమో ఆ పనులు మాత్రమే చేయాలి. శ్రీవారి డబ్బులు ఇష్టారీతిన ఖర్చు పెట్టవద్దు...మనం దేవాలయానికి ధర్మకర్తలం, నిమిత్తమాత్రులం మాత్రమే. శ్రీవారికి భక్తులు ఇచ్చే కానుకల సొమ్మును ఇష్టారీతిన ఖర్చుపెట్టే అధికారం ఎవరికీ లేదు. ఏడుకొండల వాడి సొమ్ము ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకూడదు. వందల కోట్ల నిధులను అనేక కార్యక్రమలకు టీటీడీ ఖర్చు చేస్తోంది..దీనిపై ఇంటర్నల్ ఆడిటింగ్ తో పాటు....కాగ్ ద్వారా ఆడిట్ జరిపితే మంచిది. భక్తులు ఇచ్చే వితరణ, విరాళాలు ప్రతి రూపాయి సక్రమంగా ఖర్చు అవ్వాల్సిన అవసరం ఉంది. జవాబు దారీతనం ఉండాలి" అని సిఎం స్పష్టం చేశారు.

"టీటీడీలో సమూల ప్రక్షాళన జరపుతాను అని నేను ఎన్నికల ముందు చెప్పాను. చెప్పిన విధంగానే అధికారంలోకి వచ్చిన తరువాత అనేక మార్పులు జరిగాయి. అయితే ఈ మార్పులు 100 శాతం ఉండాలి. ఎక్కడా పాతవాసనలు, పాత వ్యక్తులు కొనసాగకూడదు. అనుభవజ్ఞుల పేరుతో పాతవారిని ఇంకా కొనసాగించ వద్దు. ప్రక్షాళన అనేది 100 శాతం జరగాల్సిందే...దీనిలో మినహాయింపులు లేవు" అని సిఎం అధికారులకు సూచించారు.60 అనుంబంధ ఆలయాల అభివృద్దికి ప్రణాళికసమీక్ష సందర్భంగా టీటీడీ బోర్డు తీసుకున్న పలు నిర్ణయాలను, పలు ప్రతిపాదనలను అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. 25 వేల మందికి సౌకర్యవంతంగా ఉండేలా ఈ బేస్ క్యాంప్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా 60 అనుబంధ దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్న విషయాన్ని, రాష్ట్రం వెలుపల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిని వివరించారు. శ్రీవారి సేవకుల విషయంలో కొత్తవారు 90 శాతం మంది ఉంటున్నారని అధికారులు చెప్పగా..సగం మంది పాతవారిని నియమించు కోవడం ద్వారా నాణ్యమైన సేవలు అందించవచ్చని తెలిపారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి రోజుకు 25 వేల మంది వరకూ భక్తులు వస్తారని అధికారులు తెలపగా..దీనికి మరింత అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. బర్డ్ ఆసుపత్రికి డైరెక్టర్ నియామకం, జేఈవో, సివిఎస్వో, ఎస్వీబీసీ చైర్మన్ నియామకాలను త్వరలో చేపడతామని సీఎం చెప్పారు. టీటీడీ నుంచి 15 రకాల సేవలు వాట్సాప్‌లో అందిస్తామని అధికారులు చెప్పగా...వెంటనే వాట్సాప్ సేవలు ప్రారంభం కావాలని సీఎం సూచించారు. ప్రతి సేవకు ఆధార్, సెల్ ఫోన్ నెంబర్‌ను లింక్ చేయడం ద్వారా ఎక్కడా అక్రమాలు జరగకుండా ఉండటానికి అవకాశం ఉంటుందని సీఎం చెప్పారు.

మరోవైపు పారిశుధ్య నిర్వహణపైనా దృష్టి పెట్టాలని సిఎం అన్నారు. తిరుమలలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలన్నా రు. టీటీడీ పరిధి మొత్తం 2,675 హెక్టర్లలో విస్తరించి ఉండ గా....ఇందులో ప్రస్తుతం 68.14 శాతం పచ్చదనం ఉంది. దీనిని 80 శాతానికి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. టీటీడీ సేవలపై సంతృప్తి రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సందర్భాల్లో తిరుమలలో టీటీడీ అందించిన సేవలపై ఫీడ్‌బ్యాక్ సర్వేలో భక్తుల నుంచి అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రథసప్తమి రోజున భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ, అన్నప్రసాదం, పరిశుభ్రత, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అన్ని అంశాలపై 76 శాతం మంది భక్తులు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని చెప్పగా, మరో 22 శాతం మంది బావున్నట్టు వెల్లడించారు. కేవలం 1 శాతం పర్వాలేదని, 1 శాతం మంది మాత్రమే బాగోలేదని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజు 74 శాతం మంది భక్తులు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని చెప్పగా, మరో 22 శాతం మంది బావున్నట్టు వెల్లడించారు. కేవలం 3 శాతం పర్వాలేదని, 1 శాతం మంది మాత్రమే బాగోలేదని తెలిపారు. మార్చి 9 నుంచి 14 వరకు సాధారణ రోజుల్లో తిరుమల వచ్చిన భక్తుల నుంచి ఐవీఆర్ఎస్ విధానంలో చేసిన సర్వేలోనూ అత్యధిక స్థాయి సంతృప్తి వ్యక్తమైంది. క్యూలైన్ నిర్వహణ, సౌకర్యాలపై 65 శాతం మంది బాగుంది అని చెప్పగా, 28శాతం పర్వాలేదని, 7 శాతం మంది బాగోలేదని సమాధా నం ఇచ్చారు. అలాగే వసతి, శుభ్రత బాగుందని 74 శాతం, పర్వాలేదని 19 శాతం, బాగోలేదని 7 శాతం మంది చెప్పా రు. లడ్డు రుచి-నాణ్యత బావుందని 77 శాతం, పర్వాలేదని 17 శాతం, బాగోలేదని 6 శాతం మంది చెప్పారు. ఇంకా అన్నదానం, కల్యాణకట్ట, టీటీడీ ఉద్యోగుల ప్రవర్తన, లగేజ్ కలెక్షన్-డెలివరీ వంటి అంశాలపైనా ఇదే స్థాయిలో అభిప్రాయాలు వెల్లడించారు.

మొత్తంగా ఐవీఆర్ఎస్ సర్వేలో 61 శాతం మంది భక్తులు టీటీడీ సేవలు బావున్నాయని మెచ్చుకున్నారు. 27 శాతం పర్వాలేదన్నారు. 12 శాతం మంది భక్తులు బాగోలేదన్నారు. టీటీడీ అనుబంధ ఆలయాల అభివృద్ధి :అమరావతి రాజధానిలోని వెంకటపాలెంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయనున్నారు. చుట్టూ ప్రాకారం నిర్మాణంతో పాటు ఒక రాజగోపురం, మూడు గోపురాలు నిర్మించనున్నారు. దీనికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలుస్తారు. అలాగే ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయాన్ని విస్తరణ పనులతో పాటు సుందరంగా తీర్చిదిద్దనున్నారు. కరీంనగర్, కొడంగల్, నవీ ముంబై, బాంద్రా, ఉలుందుర్పేట, కొయంబత్తూరులో చేపట్టిన శ్రీవారి ఆలయాల నిర్మాణం-అభివృద్ధి కార్యక్రమాలపైనా ముఖ్య మంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బిఆర్ నాయు డు, ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, చీఫ్ విజిలెన్స్ అధికారి, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

## తల్లి,కూతుళ్ల పై ప్రేమోన్మాది దాడి తల్లి మృతి

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం:-

విశాఖపట్నంలో కొమ్మాది స్వయంకృషినగర్ లో దారుణమైన ఘటన చోటు చేసుకుంది. ప్రేమోన్మాది ఓ యువతి ఆమె తల్లిపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో తల్లి లక్ష్మి (43) మృతి చెందగా కుమార్తె దీపిక (20)కు తీవ్ర గాయాలయ్యాయి.యువతి తల్లి రక్తపు మడుగులో విగతజీవిగా పడిపోయింది. ఇక ఆ యువతి కూడా రక్తపు మడుగులోని కొన ఊపిరితో కొట్టుకుంటుండగా స్థానికులు గమనించి ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించారు. యువతికి తీవ్ర గాయాలు కావడంతో ఆమె పరిస్థితి ప్రస్తుతం విషమంగానే ఉన్నట్లు డాక్టర్లు వెల్లడించారు. మరోవైపు తల్లీ కుమార్తెలపై కత్తితో దాడి చేసిన తర్వాత ఆ ప్రేమోన్మాది అక్కడి నుంచి పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో పీఎం పాలెం పోలీసులు రంగంలోకి దిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాధితురాలు దీపిక ఇంట్లో కి మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఓ యువకుడు చొరబడ్డాడు. అనంతరం దీపిక, ఆమె తల్లిపై అత్యంత కిరాతకంగా కత్తితో దాడి చేసి పారిపోయాడు. ఈ ఘటనలో దీపిక తల్లి లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. డిగ్రీ పూర్తి చేసి ఇంట్లోనే ఉంటున్న దీపికను నవీన్ అనే వ్యక్తి ప్రేమించాడని అతడే ఈ దాడి చేసినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇంతకీ ఆ నిందితుడు ఎవరు ఎందుకు గొడవ వచ్చింది,అనే విషయాలు వెల్లడి కాలేదు. విశాఖలో గతంలో ఇలాంటి ఘటన చోటుచేసుకుంది. ఆ ఘటన ఇంకా మరువక ముందే తాజాగా కొమ్మాది స్వయంకృషినగర్‌లో జరిగిన మరో సంఘటన నగరంలో తీవ్ర కలకలం రేపుతోంది.ఇటీవల కాలంలో ప్రేమోన్మాదుల దాడులు పెరుగుతుండటంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.ప్రేమకు నిరాకరించారని యువతులపై యువకులు దాడులు చేస్తున్న ఘటనలు దేశంలోని పలు రాష్ట్రాల్లో రోజూ ఏదో ఒక చోట చోటు చేసుకుంటున్నాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ తరహ ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువగా నమోదవుతున్నాయి.

సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి : విశాఖలో ప్రేమోన్మాది దాడి ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

హోంమంత్రి అనిత స్పందన

ఈ దారుణ ఘటనపై హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చితో ఫోన్‌లో మాట్లాడి, బాధితురాలు దీపిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.నిందితుడిని త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షించాలని సూచించారు.యువతి తల్లి లక్ష్మి మృతిపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## ప్రేమోన్మాది ఘాతుకంపై వైయస్ జగన్ దిగ్భ్రాంతి

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

విశాఖపట్నంలో ప్రేమోన్మాది దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పోవడం, మరోకరు ప్రాణాపాయ స్థితిలో ఉండడంపై వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, మహిళల మాన ప్రాణాలకు రక్షణ కరువైందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజమహేంద్రవరంలో వేధింపులు తాళలేక ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన మరువకముందే విశాఖలో ప్రేమోన్మాది దాడిలో యువతి తల్లి నక్కా లక్ష్మి ప్రాణాలు కోల్పోవడం, యువతి దీపిక ప్రాణాపాయ స్థితిలో ఉండడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమోన్మాది నవీన్‌ను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్ష్మి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు.

## మీ తెగువకు..స్ఫూర్తికి హ్యాట్సాఫ్

మొదటిపేజీ తరువాయి

మరో 50 చోట్ల వాయిదా వేసే పరిస్థితి లేకపోవడంతో ఎన్నికలు జరిపారు. అలా నిర్వహించిన 50 స్థానాలకు గానూ... 39 చోట్ల వైయస్సార్‌సీపీ కార్యకర్తలు గొప్పగా తెగింపు చూపించి గెలిచారు. ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే అసలు తెలుగుదేశం పార్టీకి ఎక్కడా కూడా కనీసం గెలవడానికి కావాల్సిన సంఖ్యాబలం లేదు. గెలవడానికి కావాల్సిన సంఖ్యాబలం లేకపోయినా సరే... ఈ మాదిరిగా మభ్యపెట్టి, భయపెట్టి, ఆందోళనకు గురిచేసి, ప్రలోభాలు పెట్టి.. ఏకంగా పోలీసులను వాడుకుని దౌర్జన్యాలు చేస్తూ ఎన్నికలు నిర్వహించారు. ఇన్నేళ్లు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకునే చంద్రబాబుకు నిజంగా బుద్ధీ జ్ఞానం రెండూ లేవు. ప్రజాస్వామ్యంలో మనకు బలం లేనప్పుడు ఎవరైనా పోటీ చేయకుండా హుందాగా వదిలేయాలి. కానీ చంద్రబాబు అలా చేయకుండా నేను ముఖ్యమంత్రిని, నా పార్టీ అధికారంలో ఉంది కాబట్టి.. నాకు బలం ఉన్నా లేకపోయినా ప్రతి పదవీ నాకే కావాలి, ఎవరినైనా నేను భయపెడతాను, కొడతాను, చంపుతాను, ప్రలోభపెడతాను అని అహంకారంతో వ్యవహరిస్తున్న తీరును మనం చూస్తున్నాం. ఇది ధర్మమేనా? న్యాయమేనా? అన్నది రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి.చంద్రబాబు పాలనలోకి వచ్చి దాదాపు 11 నెలలు అవుతుంది. ఎక్కడైనా నాయకుడు అనేవాడు ఎలా ఉండాలంటే.. తాను చేసిన మంచి పనిని చూపించి.. నేను ఈ మంచి పని చేశాను అని ప్రజల దగ్గరకు ధైర్యంగా వచ్చి, చిరునవ్వుతో వారి ఆశీర్వాదం తీసుకునేటట్టు ఉండాలి. కానీ చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్.. సూపర్ సెవెన్ గాలికి ఎగిరిపోయాయి. మోసాలుగా మిగిలాయి. ఎన్నికల మేనిఫెస్టోలో 143 హామీలతో కూటమి పార్టీలు ప్రజలను మభ్యపెట్టి... ప్రతి ఇంటికి వాళ్ల కార్యకర్తలు పంపించి పాంప్లెట్లు పంచారు. ప్రతి ఒక్కరికీ చంద్రబాబు బాండ్లు పంపించాడని ప్రలోభపెట్టి.. ఎన్నికల్లో గెలిచారు. గెల్చిన తర్వాత చంద్రబాబు చెప్పిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ లు ఏమయ్యాయని ఎవరైనా అడగడానికి ధైర్యం చేస్తే.. ఆ స్వరం కూడా వినిపించకుండా చేయాలని తాపత్రపపడుతున్నారు. అంతే తప్ప ఆ హామీలు నెరవేర్చాలని కాని, ప్రజలకిచ్చిన మాట నెరవేర్చాలని కానీ చంద్రబాబు అడుగుల్లో కనిపించడం లేదు. ప్రతి అడుగులోనూ మోసం, పాలనలో అబద్ధాలే కనిపిస్తున్నాయి. సూపర్ సిక్స్ లు, సూపర్ సెవెన్ లు గాలికెగిరిపోయి.. మోసాలుగా కనిపిస్తున్నాయి. చివరకు చంద్రబాబు ప్రభుత్వం రాక మునుపు మీ జగన్ పాలనలో... వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం హయాంలో ప్రతి నెలా ఏదో ఒక బటన్ నొక్కే పరిస్థితి ఉండేది. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక మేలు జరిగింది. నాలుగువేళ్లు నోట్లోకి పోయేవి. చంద్రబాబు వచ్చిన తర్వాత నాలుగు వేళ్లు నోట్లోకి పోవడం మాట అటుంచి.. ఉన్న ప్లేటును కూడా తీసేశాడు. ఇలాంటి పరిస్థితులలో ప్రజల్లోకి పోలేదు, కార్యకర్తలను పంపించి ప్రజలకు ఫలానా మంచి చేశామని చెప్పే పరిస్థితి లేదు. స్కూళ్లు నాశనం అయిపోయాయి. ఇంగ్లిషు మీడియం గాలికెగిరిపోయింది. నాడు నేడు పనులు ఆగిపోయాయి. టోఫెల్ క్లాసులు తీసేశారు. మూడో తరగతి నుంచి టోఫెల్ పీరియడ్ పెట్టి మన పిల్లలను గొప్పగా చదివించాలని ఆరాటపడే ఆలోచనలూ గాలికెగిరిపోయాయి. మూడో తరగతి నుంచి సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్ లేదు. ఎనిమిదో తరగతి పిల్లలకు ప్రతి సంవత్సరం ట్యాబులు పంపిణీ ఆగిపోయింది.

మరోవైపు వైద్యం పరిస్థితి అలాగే ఉంది. మామూలుగా ఆరోగ్యశ్రీకి నెలకు రూ.300 కోట్లు ఖర్చవుతుంది. 11 నెలలకు నెట్ వర్క్ ఆసుపత్రులకు రూ.3500 కోట్లు బకాయిలు పెట్టాడు. చివరకు ఆరోగ్యశ్రీ కింద నెట్ వర్క్ ఆసుపత్రుల్లో పేషెంట్లకు వైద్యం చేయడానికి సుముఖంగా లేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. 104, 108 అంబులెన్సులు గురించి చెప్పాల్సిన పనిలేదు. వ్యవసాయం గురించి అందరికీ తెలిసిందే. ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతన్న పూర్తిగా దళారులకు అమ్ముడుపోయి వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్టుబడి సహాయం కింద జగన్ పీఎం కిసాన్ తో కలిపి రూ.13,500 ఇస్తున్నాడు. మేం వస్తే పీఎం కిసాన్ కాకుండా రూ.20 వేలు ఇస్తామని నమ్మబలికాడు. చంద్రబాబు వచ్చిన తర్వాత జగన్ ఇచ్చిన అమౌంట్ లేదు. బాబు ఇస్తామన్నది కూడా లేదు. మరోవైపు ఆర్బీకేలన్నీ నిర్వీర్యం అయిపోయాయి. ఉచిత పంటలబీమా పూర్తిగా ఎత్తివేశాడు. ఇన్ పుట్ సబ్సిటీ లేదు. రైతులకు పెట్టుబడి సాయం కింద డబ్బులు లేకపోగా.. వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేనిపరిస్థితుల్లో రాష్ట్రం ప్రయాణం చేస్తోంది. మరోవైపు వాలంటీర్ వ్యవస్థ లేదు. పారదర్శకత లేదు. స్కీములూ లేవు. ఉన్నదల్లా రెడ్ బుక్ రాజ్యాంగమే. విచ్చల విడిగా అవినీతి జరుగుతోంది. పోలీసులను అధికార పార్టీ కాపలాదారులుగా వాడుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని దారుణమైన పరిస్థితుల్లో నడిపిస్తున్నారు. తిరుపతి కార్పొరేషన్ లో 48 స్థానాలు మనం గెలిస్తే వాళ్లు ఒక్కటే గెలిచారు.అక్కడ ఈ మధ్య కాలంలో డిప్యూటీ మేయర్ ఎన్నికలు జరిగితే... మన కార్పొరేటర్లు ప్రయాణిస్తున్న బస్సును పోలీసులు అడ్డుకుని, కార్పొరేటర్లు, ఎమ్మెల్సీని పోలీసుల ఆధ్వర్యంలోనే కిడ్నాప్ చేశారు.ఇలా చేయడానికి సిగ్గు ఉండాలి. విశాఖపట్నంలో ఉన్న 98 స్థానాలకు 56 స్థానాలకు పైగా వైయస్ఆర్‌సీపీ గెలిచింది.ప్రజాస్వామ్యయుతంగా వైయస్సార్‌సీపీ మేయర్ ఉంటే, అక్కడా అవిశ్వాస తీర్మానం పెట్టారు. మన కార్పొరేటర్లను క్యాంపులోనికి తీసుకున్నాం. వారు క్యాంపులకు పోతే వాళ్ల ఇళ్లకు పోలీసులు వచ్చి.. మీ భర్తలు ఎక్కడున్నారో చెప్పకపోతే మిమ్మల్ని స్టేషన్ కి తీసుకుపోతామని బెదిరిస్తున్నారు. బుద్ధి, జ్ఞానం ఉన్నవాళ్లు ఎవరైనా పోలీసులను ఈ మాదిరిగా వాడుకుంటారా? అనంతపురం జిల్లా రామగిరి మండలంలో పదికి తొమ్మిది స్థానాలు మనవి.వాళ్లు ఒక్కటే గెలిచారు. సంఖ్యాపరంగా చూస్తే మనమే గెలవాలి. కానీ అక్కడ ఎస్ ఐ పోలీసు ప్రొటెక్షన్ ఇచ్చినట్లు నమ్మించి...మన తొమ్మిది మంది ఎంపీటీసీలను ఆయనే కిడ్నాప్ చేశాడు. వీడియో కాల్ లో అక్కడ లోకల్ ఎమ్మెల్యేతో మాట్లాడిస్తున్నాడు. అయినా మన ఎంపీటీసీలు వినకపోవడంతో మండల కేంద్రంలో వీళ్ళను నిర్భంధించి బైండోవర్ కేసులు పెడుతున్నాడు. దీనిపై మన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అంతటితో ఆగకుండా ఆ మండలంలో భయం రావాలట... అందుకోసం లింగమయ్య అనే బీసీలీడర్ ని హత్య చేశారు. పోలీసుల సమక్షంలో చంద్రబాబు నాయుడు గారు ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి చర్యలు చేయిస్తున్నాడు. ఇదా ప్రజాస్వామ్యం.

స్వయంగా చంద్రబాబు సొంత నియోజకవర్గంలోని రామకుప్పంలో 16కి 16ఎంపీటీసీలు మనం గెలిచాం. అక్కడ ఎంపీపీ పోస్టు మనకి రాలేదు.6 మందిని ప్రలోభపెట్టగా..మిగిలిన వాళ్లు మనవాళ్లే. అక్కడ మనవాళ్లు ప్రయాణిస్తున్న బస్సును పోలీసులే అడ్డుకుని... కౌంటింగ్ దగ్గరకు పంపించకుండా చంద్రబాబు ఆపించాడు. అక్కడ కోరమ్ లేకపోయినా 6 మందే ఉన్నా వాళ్ల మనిషే గెలిచినట్లు డిక్లేర్ చేశాడు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుని ఎంపీపీ స్థానంలో బలం లేకపోయినా వ్యవహరిస్తున్న తీరు ఇది.కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గం గోపవరంలో ఉప సర్పంచ్ ఎన్నికలు చూస్తే.. మనం 19 గెలిస్తే... వాళ్లు నలుగురిని ప్రలోభపెట్టారు. మన 15 మందిని పోలీసులే బందోబస్తు ఇస్తామని తీసుకుని పోయి... టీడీపీ సభ్యులున్న చోట విడిచిపెట్టారు.అంటే టీడీపీ వాళ్లు దౌర్జన్యం చేయమని వదిలేశారు. కౌంటింగ్ హాల్ లోకి వెళితే మన వాళ్లను లోపలకి పంపించరు కానీ.. వాళ్లను పంపిస్తారు. అక్కడ నకిలీ వార్డు మెంబర్లతో ఐడీ కార్డులు తయారు చేశారు. అదే విషయం ఎన్నికల అధికారికి చెబితే అప్పుడు ఎన్నిక వాయిదా వేశారు. మరలా రెండో రోజు ఎన్నికలకు పిలిచి... ఎన్నికల అధికారికి గుండెపోటు అని వాయిదా వేశారు. బలం లేనప్పుడు ఇలాంటివన్నీ చేస్తున్నారు. ఇక తుని నియోజకవర్గంలో 30కి 30 మనమే గెల్చాం. వాళ్ల దగ్గర బలం లేదు. అయినా వైస్ చైర్మన్ పోస్టు వాళ్లకే కావాలని అడ్డంకులు సృష్టించి, వాయిదాల మీద వాయిదాలు వేశారు. చివరకు మున్సిపల్ చైర్మన్ మహిళను బెదిరించి.. రిజైన్ చేయించేటట్టు చేశారు. ఇక అత్తిలిలో చూస్తే... అలాగే అత్తిలిలో 20 స్థానాలకు మనం 16 గెలిస్తే.. వాళ్లు 4 గెలిచారు. ఒకరు డిస్ క్వాలిఫై అయితే.. మన బలం 15, వాళ్లు నలుగురు ఉన్నారు... అంటే అక్కడ ఎన్నికల్లో మనం గెలవాలి.వాళ్లకు నెంబర్ లేదు కాబట్టి ఎన్నిక జరపకుండా వాయిదా మీద వాయిదా వేస్తున్నారు. ఇదీ రాష్ట్రంలో జరుగుతుంది. ఇంతటి దారుణమైన రాజకీయ వ్యవస్థల మధ్య మీ మీ ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నా... మీరంతా నిలబడ్డారు.నా అక్కచెల్లెమ్మలు చాలా గట్టిగా నిలబడ్డారు. అలాంటి సంఘటనలు విన్నప్పుడు చాలా సంతోషం అనిపించిన సందర్భాలున్నాయి. ఇలాంటి ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో... ఈ ఎన్నికల్లో మీరు చూపించిన గొప్ప స్ఫూర్తితో చంద్రబాబు అనే వ్యక్తి ఇలాంటి తప్పుడు పనులు చేయడం తప్పు అనే సందేశం మీ ద్వారా వెళ్లింది. చాలా సంతోషం. రాబోయే రోజుల్లో మీరు చూపించిన ఈ స్ఫూర్తి చిరస్థాయిగా నిలబడుతుంది.

ప్రజాభూమి


## ఇంటర్మీడియట్ విద్యలో మరిన్ని అభివృద్ధికరమైన మార్పులు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యలో మరిన్ని అభివృద్ధి కరమైన మార్పులు తీసుకురానుందని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సాయి చంద్రమోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఆర్థిక స్థాయి ఏదైనా, విద్యాభ్యాసం భారం కాకూడదని, అందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. పేద వర్గాల విద్యార్థులకు సైతం ఉన్నత విద్యాభ్యాసం అందుబాటులోకి రావాలన్నారు. ఆ దిశగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి లోకేష్ చేస్తున్న కృషిని అభినందించారు. సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని, విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.ఎస్. కుసుమ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం కింద ప్రభుత్వం కళాశాలకు సుమారు 10 లక్షల రూపాయల విలువైన 7000 నోట్ పుస్తకాలు, 227 మంది ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం పాఠ్యపుస్తకాలు ఉచిత పంపిణీ నిమిత్తం ప్రభుత్వం సరఫరా చేసినట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యలో తీసుకువచ్చిన మార్పులలో భాగంగా ఫస్ట్ ఇయర్ ఇంటర్మీడియట్ 2025 - 26 విద్యా సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలతో పాటు త్వరలోనే యూనిఫామ్, తదితర సౌకర్యాలను ఉచితంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్యలో ప్రభుత్వం విద్యార్థులకు మౌలిక వసతులతో పాటు, సబ్జెక్టుల పరంగా కూడా వివిధ అభివృద్ధి కరమైన మార్పులను తీసుకువచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ గైడెన్స్ అండ్ మోనిటరింగ్ సెల్ కె.స్వాతి, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నివాసిత ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను తొలగించండి

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



నివాసిత ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను తొలగించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం కోరింది. ఈ మేరకు మండలంలోని సింగనపల్లి కాలనీ క్యాంపు కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులుకు బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ. భూషణం మాట్లాడుతూ, మండలం రెడ్డి గణపవరం గ్రామ పంచాయతీ పరిధి వాడపల్లి కాలనీలో ఉన్న వ్యవసాయ కరెంటు ట్రాన్స్ఫార్మర్ ను తొలగించాలని కోరినట్లు చెప్పారు. ఈ వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ నివాసిత ప్రాంతాల మధ్యలో ఉండటం వలన పిల్లలు ఆడుకునే సమయంలో ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని, వర్షాకాలం వస్తే ట్రాన్స్ఫార్మర్ మొత్తం డొంక తీగలతో చుట్టి ఉంటుంది అని దీనివలన గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. కావున వెంటనే ట్రాన్స్ఫార్మర్ను తొలగించాలని అన్నారు. ఈ సమస్యను ట్రైకర్ చైర్మన్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుజ్జు రమేష్, వార్డ్ మెంబర్ కట్టం రాజు, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు బన్నే వినోద్, న్యాయవాది భాషా శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ట్రై కార్ చైర్మన్ బొరగం క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ డే

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు గ్రీవెన్స్ డే ఏర్పాటు చేశారు. మండలంలోని బూసరాజు పల్లి ట్రైకార్ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలువురు హాజరై రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొరగం శ్రీనివాసులుకు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాపాలన దిశగా కొనసాగుతుందని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని తెలిపారు.

## వేసవిలో పశువులకు నీటుతుట్లే ఎంతో అవసరం :సర్పంచి రాంబాబు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



వేసకాలంలో పశువులకు నీటి తొట్లు ఎంతో ఉపయోగంగా ఉంటాయని తాటి ఆకుల గూడెం సర్పంచ్ వనమ రాంబాబు అన్నారు. పంచాయతీలో నీటి తొట్లు కోసం నేడు శంకుస్థాపన చేశారు. పంచాయతీ పరిధిలో పశువులకు అనువైన ప్రాంతంలో నీటితోట్లు ఏర్పాట్లు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సిహెచ్ జాన్ వెస్లీ, ఎనర్జీసీ వెంకన్న బాబు, పంచాయతీ కార్యదర్శి వీరలక్ష్మి, జనసేన పంచాయతీ అధ్యక్షులు ఆర్ సుబ్బారావు, ఎం కనకదుర్గ, కే కళ్యాణి, కే ఆదిలక్ష్మి, బి వీరలక్ష్మి, పి అంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ క్షేత్రస్థాయి పరిశీలన చేసిన కాంగ్రెస్ వైసిపి పార్టీలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ, పునరావాస బాధితుల అధ్యయన కమిటీ బుధవారం ప్రాజెక్ట్ ను సందర్శించి క్షేత్ర స్థాయిలో పనులను అధ్యయనం చేసింది . ఈ కమిటీ ఛైర్మెన్ , పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లుథర్ , కమిటీ వైస్ ఛైర్మెన్ ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి ,తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి కె విశ్వేశ్వర రెడ్డి, ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్ రావు ,ఉంగుటూరు కాంగ్రెస్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి సుబ్బారావు ,పోలవరం నియోజకవర్గ కాంగ్రెస్ లో ఆర్డినేటర్ బండి విజయ భాస్కర్ ఈ అధ్యయన బృందానికి సారథ్యం వహించారు . పోలవరం ప్రాజెక్ట్ ఎంత వేగంగా పనులు చేస్తున్నారో అంతే వేగంగా నిర్వాసితుల ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేశారు . అదే విధంగా ముంపు ప్రాంతాల్లో చాలా మంది నిర్వాసితులు అక్కడే ఉన్నారని వారికి తక్షణం పునరావాసం కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు . ఇప్పటికే నిర్వాసితులు అనేక బాధలు పడుతున్నారని వారి ఆవేదన పట్టించుకోవాలని చెప్పారు . 20 శాతం మాత్రమే లబ్ధి చేకూరిందని మిగిలిన 80 శాతం గాల్లో ఉన్నారని వారిని తక్షణం ఆదుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తుందని హెచ్చరించారు . త్వరలోనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ తరపున నిర్వాసితుల బాధలు స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్ర స్థాయిలో పరిస్థితి పరిశీలించేందుకు పిసిసి అధ్యక్షురాలు వైస్ షర్మిలా రెడ్డి పోలవరాన్ని సందర్శిస్తారని తెలిపారు .





## ప్రతి ఒక్కరు తమ భూములను సర్వే చేయించుకోవాలి

### ఆధునిక పద్ధతిలో సర్వే చేయిస్తున్న ప్రభుత్వం శాసనసభ్యులు బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ప్రతి ఒక్కరు తమ భూములను సర్వే చేయించుకోవాలని పోలవరం శాసనసభ్యులు బాలరాజు కోరారు. జీలుగుమిల్లి మండలంలోని తాటి ఆకులగూడెం గ్రామపంచాయతీలో సర్పంచి వనమా రాంబాబు ఆధ్వర్యంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూ సర్వే రికార్డులు వంద సంవత్సరాల క్రితం తయారు చేయబడ్డాయని ఆడు తర్వాత భూమిపై జరిగిన భూములు హర హద్దులు, మార్పులు పూర్తిస్థాయిలో చేయకుండానే నేటి వరకు కొనసాగుతూనే ఉన్నాయని అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రికార్డులు తయారుచేసి రైతులకు అందజేస్తుందని అన్నారు. రీసర్వే చేసే సందర్భంలో రైతులకు ఉన్న అన్ని అనుమానాలను నివృత్తి చేసిన అనంతరం పుస్తకాలు అలజ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామమును 200 నుండి 250 ఎకరాలు ఇప్పుడే వచ్చాడు ఒక బ్లాక్ గా విభజించి టీములను తయారు చేసినట్లు చెప్పారు. భూమి సర్వేలు చేసేటప్పుడు గ్రామస్థాయి మండల స్థాయి, జిల్లా స్థాయిలలో కూడా టీం ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సర్వే చేసేటప్పుడు తేడా వస్తే ఆ సర్వేన్ని బాధ్యులుగా గుర్తించి తగు చర్యలు తీసుకోవడానికి కూడా చట్టాలు తయారు చేసినట్లు చెప్పారు. ఈరోజు జీలుగుమిల్లి మండలం, తాటి ఆకులగూడెం పంచాయతీ ఆఫీస్ వద్ద రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్ట్ శాసనసభ్యులు స్వయంగా అర్జీలు స్వీకరించి వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి డిపార్ట్మెంట్ వారిని ఆదేశించటం జరిగింద. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము , ఎమ్మార్వో టి ఉదయ్ కుమార్, రీసర్వే డీటీ పెద్ది రాజు , చిర్రి శ్రీను , కోల మధు , ఆర్ సుబ్బారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం నుండి భద్రాచలం వరకు 24వ మహా పాదయాత్ర.

**గోరు తో వలచిన తలంబ్రాలను సేకరించి భద్రాచలం వరకు పాదయాత్రగా తీసుకువెళ్తున్న భక్తులు.**

**పాదయాత్రను ప్రారంభించిన బీజేపీ నేత తపన చౌదరి**

**సేవా సమితి సభ్యులు. మల్లపూడి వీర వెంకట సత్యనారాయణ తదితరులు**

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ప్రతి ఏడాది శ్రీరామ భక్తులు భద్రాచలం వెళ్లడానికి ప్రయాణమవుతున్నారని ఈ ఏడాది 24వ ప్రయాణం ప్రారంభించినట్లు విశ్వ హిందూ పరిషత్ నాయకులు వేదుల జనార్ధన్ రావు చెప్పారు. రామభక్తులతోపాటు ఆరోగ్య పరిరక్షణ కోసం డాక్టర్ బృందంతో ఒకవేళ కూడా ఒక వ్యాన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దర్భ గూడెంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించి భక్తులకు మందులు పంపిణీ చేశారు. దారి పొడవున వందలాదిమంది రామ భక్తులకు అల్పాహారం, మంచినీటినీ అందచేస్తున్న పలువురు దాతలు... జంగారెడ్డి గూడెం నుంచి బయలు దేరిన రామభక్తులు యొక్క పాదయాత్రికులకు దర్భ గూడెం లో భోజనాలు ఏర్పాటు చేశారు. జీలుగుమిల్లిలో.. కక్కిరాల అప్పారావు గారి ఇంటి వద్ద.. టీ, చల్లటి మజ్జిగ, రామ భక్తులకు భోజనాలు, అదే విధంగా టిడిపి నేత తమ్మన్న, సాంబ, ఎడ్లపల్లి శేషగిరిరావు,బొలగాని అఖిల్ సాయి లు మజ్జిగ నిమ్మకాయ నీళ్లు స్నాక్స్. .వితరణ. చేసినారు. రహదారి వెంబడి పాదయాత్ర వెళ్తున్న రామ భక్తులకు... దారి పొడవునా అనేకమంది భక్తులు.. పుచ్చకాయ ముక్కలు, బిస్కెట్లు, మంచినీళ్లు, అవి అడుగు అడుగున అందిస్తూనే ఉన్నారు. రాష్ట్ర సరిహద్దు నుండి సాగనంపుతూ తెలంగాణ ప్రాంతంలోని అశ్వరావుపేట వరకు స్థానికులు తరలి వెళ్లారు.



## టిడ్కో ఇళ్లు ఇస్తారా మమ్మలనే ఇవ్వమంటారా.....

### మౌలిక సదుపాయాలు ఉన్న జాప్యం ఎందుకు.....?

### సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

### రాజమండ్రి రూరల్ లో సీపీఐ రాజకీయ ప్రచార జాతర

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




బొమ్మూరు 2 లో 1200 ఇళ్ల 6 సంవత్సరాలుగా నిర్మాణం పూర్తి చేసిన ఇప్పటివరకు లబ్ధి దారుల కు అందజేయలేదని కొన్ని ఇళ్లు పాడవుతున్నాయని ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవ్వుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు విమర్శించారు. బుధవారం ఉదయం సీపీఐ రాజకీయ ప్రచార జాత 8 వ రోజు లో భాగంగా బొమ్మూరు 2 లో టిడ్కో గృహాలను పరిశీలించారు. ప్రతి రూమ్ చూసారు

ఆనంతరం టిడ్కో ఏ ఈ అనంతలక్ష్మి తో మాట్లాడి ఇళ్ల లబ్ధిదారులు విషయాలపై మాట్లాడడం జరిగింది అనంతరం ఫేస్ 1 లో ఉన్న టిడ్కో గృహాలు , బొమ్మూరు సెంటర్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో ప్రచార జాత నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ బొమ్మూరు ఫేస్ 1 లో 2528 గృహాలు నిర్మించారని కానీ 75శాతం మాత్రమే నివాసాలకు నివసిస్తున్నారని ఫేస్ 2 లో 1200 గృహాలు నిర్మించి ఆరు సంవత్సరాలు అవుతున్న లబ్ధిదారులకి అందజేయకపోవడం దారుణం అన్నారు. బ్యాంకులకు రుణం కట్టి ఇల్లు అందజేయక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని మరీ ముఖ్యంగా మౌలిక సదుపాయాలు అన్ని పూర్తి కావచ్చునా ఇటువంటి దశలో టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయాలని లేని పక్షంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ నాయకత్వంలో మేమే వారికి అందజేస్తామని మధు తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ జట్లు లేబర్ యూనియన్ అధ్యక్షులు కుంద్రపు రాంబాబు మాట్లాడుతూ బొమ్మూరు ఫేస్ 2 లో కార్మికులోకం ఎక్కువగా ఉన్నారని కార్మిక వర్గానికి ఇల్లు ఇవ్వకపోవడం వల్ల అద్దె కట్టుకోలేక కార్మిక వర్గం ఇబ్బంది పడుతుందని వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రచార జాత లో సిపిఐ నగర కార్యదర్శి వి కొండలరావు నగర సహాయ కార్యదర్శి సప్ప రమణ

టౌన్ కమిటీ సభ్యులు పి లావణ్య,టి నాగేశ్వరరావు టీ త్రిమూర్తులు జట్టు సంఘం అధికారి బాడీ సభ్యులు అప్పలనాయుడు బాలకృష్ణ వెంకట్రావు తదితర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా జరుగుతున్న శ్రీరామ నవమి ఏర్పాట్లు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శబరి గోదావరి సంఘము తీరంలో మండలంలోని శ్రీరామగిరి గ్రామం వద్ద కొండపై వెలసి ఉన్న శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి ఆలయం వద్ద శ్రీరామనవమి ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎండోమెంట్ అధికారులు, ఆలయ కమిటీ నెంబర్లు, స్థానిక పంచాయతీ అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. భక్తుల సౌకర్యార్థం గ్రామంలోనూ కళ్యాణ మండపం వద్ద చలువ పందిళ్లను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా ఆలయానికి, మెట్లకు, గాలిగోపురానికి, ఆర్చి కి, కళ్యాణ మండపానికి వెల్లలు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దుతున్నారు. అదేవిధంగా గ్రామంలోనూ ఆలయం వద్ద కళ్యాణ మండపం వద్ద విద్యుత్ దీపాలంకరణలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. అలాగే గ్రామంలో శానిటేషన్ పనులను కూడా పంచాయతీ సిబ్బంది చురుకుగా సాగిస్తుంది. ఎక్కడ తుప్పలు పొదలు గాని, బురద నీటి గుంటలు గాని అన్ని శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లి సిద్ధం చేస్తున్నారు. శ్రీరామగిరి దేవాలయం రావటానికి మెయిన్ రోడ్డు నుంచి నాలుగు కిలో మీటర్ల రహదారి గోతుల మయంగా ఉన్న పరిస్తితి. ఈ రోడ్డును గమనించిన ఐటిడిఎ పీఓ అపూర్వ భరత్ సంభందిత అధికారులను ఆదేశించడంతో క్రషర్ గ్రావెల్ తో శరవేగంగా గోతులను పూడ్చుతున్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం ఈ రాములోరు, ఈ శ్రీరాముని దర్శించుకొని ఏదైనా పనిమీద బయలుదేరితే ఆపని అవుతుందని విశ్వసిస్తారు. ఈ ఆలయంవద్ద జరిగే సీతారాముల కళ్యాణంను తిలకించేందుకు, వేలేరుపాడు, కూనవరం, చింతూరు మండలాల నుంచే కాకుండా, చత్తీస్గఢ్ రాష్ట్రంలోని కుంట, ఒరిస్సా రాష్ట్రం లోని మోటు తదితర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని, స్వామివారి కల్యాణాన్ని తిలకించి పునీతులవుతారు.

### ఈ ఏడాది రాముల వారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తాం

ఈ ఏడాది రాములవారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఆలయ చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు అన్నారు. ఆరో తారీకు జరగబోయే రాముల వారి కళ్యాణానికి నవమి ఉత్సవాల కోసం గుడికి సంబంధించిన పనులను శరవేగంగా చేపిస్తున్నామని గత ఏడాది కంటే ఈ ఏడాది ఇంకా వైభవంగా శ్రీరామనవమిని జరిపేందుకు మా సాయి శక్తులకు కృషి చేస్తున్నామని అదేవిధంగా చింతూర్ ఐటీడీఏ పీవో ఈ శ్రీరామనవమి సందర్భంగా మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ పెట్టి అందరి అధికారులకు తగు సూచనలు చేశారని అందరూ అధికారులు సహకరిస్తే ఈ ఏడాది వైభవంగా శ్రీరామనవమిని నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

### రాముడు నడయాడిన పుణ్యభూమి

రాముడు వనవాస దీక్ష సమయంలో స్వామి వారి ఇక్కడ వెలిశారని, క్షేత్రమాస దీక్షలో రామలక్ష్మణులు ఇక్కడే తపస్సు చేశారు కాబట్టి స్వామివారిని యోగ రాముడు గా పిలుస్తారు. మతక మహర్షి అమ్మవారిని





ప్రతిష్టింపజేసి శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి అని పేరు పెట్టారని పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడ తపస్సు చేశారు కాబట్టి యోగ రాముని గాను, అమ్మవారిని ప్రతిష్టించటం వల్ల సుందర సీతారామచంద్ర స్వామి గాను రెండు పేర్లతో రాముల వారిని పిలుస్తారు. ఇక్కడే శబరి కి మోక్షం కల్పించారు అనటానికి నిదర్శనం, శబరి నది గోదావరి రెండు కలయిక ఇక్కడే కానీ ఈ శ్రీరామగిరి వైపే శబరి నది ప్రవహిస్తుంది అదే నిదర్శనం. జటాయువు మోక్షం ఇచ్చిన ప్రదేశం కూడా ఇదేనని రావణుడు సీతను అపహరించుకొని వెళుతున్న సమయం లో, జటాయువు రావణుడితో పోరాడుతూ, రావణుడి కత్తి వేటుకు జటాయువు ఒక రెక్క తెగి పడింది ఆ పడిన ప్రదేశమే రెక్కపల్లి అని కాలక్రమమైన రేఖపల్లిగా మారిందని, అనంతరం జటాయు ఎగురుకుంటూ వచ్చి సొక్కిపోయి సొమ్మసిల్లి ఈ ప్రాంతంలోనే పడిపోవటం వల్ల ఆ ప్రదేశాన్ని చొక్కానపల్లిగా పిలుస్తున్నారని, రాముడు జటాయుకు ఈ ప్రదేశంలోనే పిండ ప్రదానం చేశారని పురాణ ఇతిహాసాలు చెబుతున్నాయి. ఇక్కడే రాముడు వాలి సంహారం చేశారని, సుగ్రీవుని మైత్రి చేసుకొని స్వామివారు దక్షిణముఖంగా ఉన్నారని, అందుకే ఇక్కడ వాలి సుగ్రీవుల కొండలు ఉన్నాయని పురాణాలు చెబుతున్నాయి.



# ఉపాధి కూలీ వేతనాలు పెంపు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకం కూలీల వేతనాలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో రూ.300 నుంచి రూ.307కి పెంచింది. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇప్పుడు రూ.7 పెరిగింది. ఏప్రిల్ ఒకటవ తేది నుంచి పెంచిన వేతనం అమల్లోకి రానుంది.మరోవైపు ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో పల్లె పండగలో భాగంగా ఉగాది రోజున రూ.557 కోట్లతో 1,202.66 కిలోమీటర్ల మేర 402 రహదారుల పనులు చేపట్టాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నిర్ణయించింది. గ్రామాలు, మండలాలను కలిపే రోడ్లను నిర్మించనున్నారు. ఈ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు కనీసం వందరోజుల పని కల్పిస్తూ వారి జీవనోపాధిని మేరుగు పరచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుంది, దీంతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆర్థిక భద్రత ఉపాధి దొరుకుతుం డడంతో పల్లెల నుంచి పట్టణాలకు వలస వెళ్లి వారి సంఖ్య గణనీయంగా తగ్గే ఛాన్స్ ఉంది.

# ఏలేశ్వరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ దైవ సేవకులకు ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏప్రిల్ 3 తేది గురువారం మధ్యాహ్నం మూడు గంటల నుండి ఏలేశ్వరం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నుంచి గత నెల 25 తేదిన ప్రవీణ్ పగడాల మృతి పై శాంతి ర్యాలీ జరుపుటకు పెద్దలైన డాక్టర్ ఎస్ విజయ బాబు ఆధ్వర్యంలో ఏలేశ్వరం మండల పాస్టర్స్ అందరూ ఐకమత్యంగా సంఘములతో కలిసి పాల్గొనాలని ఒక ప్రకటన లో పిలుపు నిచ్చారు.ప్రతి ఒక్క సేవకులు వారి బాధ్యతగా సంఘ సభ్యులను అందరిని తీసుకొని రావాలని విజ్ఞప్తి చేసారు .అదే విధంగా వచ్చే వారందరికీ నల్ల బ్యాడ్జీలు ధరింప జేయాలి అలాగే ప్రవీణ్ పగడాల ఫోటో ప్రతి సంఘం నుండి తీసుకురావాలి అందరూ ఏ భేదం లేకుండా స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొని దేవుని మహిమ పరచాలని ప్రేమ పూర్వక మీ అందరికీ మనవిచేసారు.

# ఆదిత్య విశ్వవిద్యాలయం లో చదరంగం పోటీలు.





ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య విశ్వ విద్యాలయం 2025 కి సంబంధిచి ఇంట్రామ్యూరల్ చెస్ టోర్నమెంట్ ని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సెలర్ డా. ఎమ్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించటం జరిగింది,ఈ టోర్నమెంట్ లొ పాల్గొనే క్రీడాకారులను డా. ఎం . శ్రీనివాస రెడ్డి అభినందిస్తూ,ప్రతీ ఒక్కరూ ఆటల్లో పాల్గొనుటకు ఆసక్తి చూపాలని తెలిజేశారు,చదువుతో పాటు క్రీడలు విద్యార్థులకు ముఖ్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ డా ఎం బి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సెలర్ డా. ఎస్ . రమాశ్రీ , డీన్ ప్రొఫెసర్ వి.సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. ఎస్. రవి విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దాపురం సి.ఐ గా విజయ శంకర్ బాధ్యతలు

ప్రజా భూమి ప్రతినిధి పెద్దాపురం



పెద్దాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్గా పి విజయశంకర్ బాధ్యతలు చేపట్టారు. గత కొంతకాలం క్రితం పెద్దాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న క్రాంతి కుమార్ బదలి పై వెళ్ళిన విషయం విధితమే.కాగా అప్పటి నుండి సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్, పెద్దాపురంసి.ఐగా అదనపు బాధ్యతలను నిర్వహించడం జరిగిందన్నారు. రాజమండ్రి క్రైమ్ పోలీస్ స్టేషన్ నుండి పి.విజయశంకర్ పెద్దాపురం సిఐగా బదిలీపై వచ్చి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ విజయ శంకర్ ను పలువురు రాజకీయ నాయకులు అభినందించారు.

# కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా

## వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు


ప్రజా భూమి, కిర్లంపూడి



రౌతులపూడి మండలం ఎస్. పైడిపాల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు వైసీపీ కోఆర్డినేటర్ గిరిబాబును కలిశారు. గ్రామంలో కొన్ని రోజుల కిందట రెండు వర్గాల మధ్య జరిగిన గొడవలో తమకు న్యాయం చేయాలని గిరిబాబును కోరారు.పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని అధికార పార్టీ ఒత్తిళ్లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భయపడకుండా ధైర్యంగా ఉండాలన్నారు.తమ గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని, శాంతియుతంగా ఉండి సమయనం పాటించాలని కోరారు.

# ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల వారిచే ఉచిత ఆన్ లైన్ పాలిసెట్ శిక్షణా తరగతులు

ప్రజా భూమి గండేపల్లి.






గండేపల్లి మండలం సూరంపాలెం లో గల ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కోర్సులో వివిధ బ్రాంచ్ లలో ప్రవేశం కొరకు రాష్ట్ర సాంకేతిక విద్యామండలి వారు నిర్వహించబోవు పోలీ సెట్-2025 ప్రవేశ పరీక్షకు ఉచిత ఆన్ లైన్ శిక్షణా తరగతులు ది. 03-4-2025 నుండి ప్రారంభించడం జరుగుతుందని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్, ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.టి.వి.ఎస్. కుమార్ మాట్లాడుతూ ఆసక్తి కల విద్యార్థులు తమ వెబ్ సైట్ %ఘఘ.జూశీశ్రీవ్‌వఎష్ట్రఅఱఎ.ఖవఎ.వసబ.ఱఅ% లో రిజిస్ట్రేషన్ అవ్వవచ్చు అని గత సంవత్సరం ఇదే విధంగా విద్యార్థులు తమతమ ఇంటివద్ద నుండే శిక్షణ తీసుకొని అత్యుత్తమ ర్యాంక్ లు సాధించారని తెలియజేసారు. శిక్షణ లో భాగంగా మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, సబ్జెక్ట్ లపై తర్ఫీదు ఇవ్వడం మరియు రోజువారీ, వారాంతపు పరీక్షలు నిర్వహించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 8489053404, 9505518249, 76610 42854 నందు సంప్రదించవచ్చు అని తెలియజేశారు

# శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా మాస్టర్ చెఫ్ పోటీలు

## రుచికరమైన వంటకాలతో పాల్గొన్న ప్రీ ప్రైమరీ చిన్నారుల తల్లులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు,






ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ నందు బుధవారం ప్రీ ప్రైమరీ చిన్నారుల తల్లిదండ్రులు వివిధ రకాలైన వంటలు చేసి మాస్టర్ చెఫ్ పోటీలో పాల్గొన్నారు.ఈ పోటిల్లో చిన్నారుల తల్లులు బి.నాగలక్ష్మి,జి.చిన్నారి, టి.నాగలక్ష్మి,ఎన్.అరుణ,ఎన్.దుర్గా భవాని,ఎస్.చంద్ర, బి.గంగా వర్షిణి,ఐ.దేవి,కె.అదస్సా పాల్గొనిబీట్రూట్ దోస,కూరగాయల ఉప్మా,పోహా,హాల్వా,వెజ్ బిర్యానీ,బీట్రూట్ కర్రి, కొబ్బరి అచ్చు,ఆలు కర్రి మొదలగు రుచికరమైన వంటకాలను తయారు చేసి తీసు కొచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న తల్లులకు మాస్టర్ చెఫ్ అవార్డు మరియు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ శ్రీ ప్రతిభ విద్యాలయ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అందించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు తల్లులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ నాగేశ్వరావు,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుజాత,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆషారాణి,సుధా, అనంతలక్ష్మి,దుర్గాదేవి,రాజేశ్వరి, వీరాస్వామి, చిన్నారులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకంలో గండేపల్లి జిల్లాలో రెండో స్థానం

ప్రజా భూమి గండేపల్లి.



మహాత్మగాంధీ జతీయగ్రామీణ ఉపాధి హామీ పథకంకాకినాడా జిల్లా గండేపల్లి మండలం 2024-2025 ఆర్థిక సవత్సరము నకు సంబందించి అతి ముఖ్యమైన12 రకాల పెరామీటర్స్ లలో జిల్లాలో 2వ.స్తానంలో నిలిచియున్నది అని పదకసంచాలకులు డ్వామా కాకినాడ జిల్లా కాకినాడ వారునివేదికద్వారా తెలిపియున్నారు. మండలంలో వెతనదారుల ప్రతి కుటుంబానికి సరాసరిపనికల్పనలో 62.16% పనిదినాలు పూర్తిచేయుట.(జిల్లలో మొదటి స్తానం ) మండలంలోవెతనదారులకు 4,93,000 పనిదినాల కల్పించుట జరిగినది. (జిల్లలో రెండవ స్తానం )మండలంలో 986 కుటుంబాలకు 100 రోజుల పని పూర్తి చేయుట జరిగింది . (జిల్లలో రెండవ స్తానం ) మండలంలో వికలాంగు వెతనదారులకు 12,879 పనిదినాలు కల్పించుటజరిగినది (జిల్లలో రెండవ స్తానం ) మండలంలో ఎస్సీ, కుటుంబాల వేతనదారులకు 1,40,691 పనిదినాలుకల్పించుట (జిల్లలో రెండవ స్తానం ) మండలంలో వెతనాల రూపంలో మొత్తము 11.64 కోట్లు. ఖర్చు చేయుట జరిగినది.మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాతి బుజ్జి ది: 02.04.2025 బుదవారం క్షేత్రస్తాయి సమీక్షా సమావేసములో సిబ్బంది అందరితో మాట్లాడుతూగత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మండల ప్రగతి 2వ. స్తానంలో నిలిపి నందుకు అభినందిస్తూ మరింతచొరవ అంకితభావంతో పనులు చేపట్టి మండలంను 1.వ. స్తానానికి తేవాలని ఆకాంక్షించారు.

# జర్నలిస్టు వెంకటేశ్వరరావు సేవలు ప్రశంసనీయం

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజా భూమి కొత్తపేట



సుదీర్ఘ కాలం పాటు కొత్తపేట, రావులపాలెం మండలంలో పలు పత్రికలకు జర్నలిస్టుగా పని చేసి ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన చింతం వెంకటేశ్వరరావు సేవలు ప్రశంసనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బుధవారం కొత్తపేట మండలం మందపల్లిలో వెంకటేశ్వర స్వగృహం వద్ద జరిగిన సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకటేశ్వర సుదీర్ఘకాలం పాటు జర్నలిస్టుగా అందించిన సేవలు మరువలేమన్నారు.అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు ఆయనకు ఎప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఇచ్చేవారన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి వెంకటేశ్వరరావు జర్నలిజాన్ని దగ్గరగా చూశానని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. తాను కాపు రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా ఉద్యమాలు చేపట్టినప్పుడు వెంకటేశ్వరరావు అప్పుడు ఈనాడు విలేఖరిగా ఉండి తమ ఉద్యమానికి సహకారం అందించారని టిటిపి నాయకులు ఆకుల రామకృష్ణ తెలిపారు. కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ మాట్లాడుతూ తాను ఇక్కడ ఎస్సైగా పనిచేసినప్పుడు నుంచి వెంకటేశ్వరరావు ఆయన కుటుంబంతో మంచి సన్నిహిత సంబంధాలు ఉండేవన్నారు. జర్నలిస్టుగా అతను చేసిన కృషి ప్రసంశనీయమన్నారు. అలాగే రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపియు డబ్ల్యూ జె అధ్యక్షులు స్వాతి ప్రసాద్,ఉపాధ్యక్షులు జగతా రాంబాబు, సీనియర్ జర్నలిస్టు బోగిశెట్టి నాగేశ్వరరావు తదితరులు వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.వెంకటేశ్వరరావు భార్య కృష్ణవేణి, కుమార్తెలు సీతామహాలక్ష్మి, విజయలక్ష్మి, సోదరుడు కృష్ణ ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# వైభవంగా గుబ్బలమ్మ తల్లి జాతర మహోత్సవం

ప్రజాభూమి గండేపల్లి .



గండేపల్లి మండలం మురారి గ్రామంలో గుబ్బలమ్మ తల్లి జాతర మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, గ్రామస్తులు,ఆలయ కమిటీ పెద్దలు ఆధ్వర్యంలో గుబ్బలమ్మ తల్లి జాతరను ఘనంగా నిర్వహించారు. ముందుగా పురోహితులు వేద పండితుల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. గరగలు, వేషధారణలు, బాణ సంచాలతో,తీన్మార్ డప్పులతో ఆలయ ప్రాంగణమంతా సందడి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా వసంత్ మాట్లాడుతూ గ్రామం సుభిక్షంగా ఉండాలని మా గ్రామ దేవత అయిన గుబ్బలమ్మ తల్లి జాతర ను ప్రతి యేటా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో నోటిఫికేషన్ పొడిగింపు

ప్రజాభూమి తుని




ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల్లో విద్యార్థుల ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయిందని తుని జగన్నాథగిరి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. హేమలత తెలిపారు. గురుకుల విద్యాలయాల్లో చేరేందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఏప్రిల్ 25వ తేదీన ప్రవేశపరీక్ష నిర్వహిస్తారని ఆమె వివరించారు. జగన్నాధ్గిరి గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో చేరేందుకు 80 సీట్లు, 6 7 8 తరగతిలో మిగులు సీట్లకు ఏప్రిల్ 6 పొడిగించడం జరిగింది. ఆ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# గండేపల్లి ఏపీఓగా కృష్ణంరాజు బాధ్యతలు

ప్రజాభూమి గండేపల్లి.



గండేపల్లి మండల ఉపాధి హామీ ఏపీవో గా ఎం కృష్ణంరాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు.జగ్గంపేట నుండి బదిలీ అయ్యి గండేపల్లి మండలానికి రావడం జరిగిందని కృష్ణంరాజు అన్నారు. ఎంపీడీవో నాతి బుజ్జి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కృష్ణంరాజు మాట్లాడుతూ గండేపల్లి మండలానికి రావడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు, నాయకులు, మండల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ మార్పు తప్పదా?

## ప్రత్యేక సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను కలిసిన కౌన్సిలర్లు

ప్రజాభూమిసామర్లకోట,



సామర్లకోట సామర్లకోట మున్సిపల్ చైర్ పర్సన్ మార్పునకు రంగం సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. మున్సిపల్ చైర్ పర్సన్ ను మార్పు చేసుకునేందుకు గానూ అవిశ్వాస తీర్మానానికి( నో కాన్ఫిడెన్స్ మోషన్ ) ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అనుమతి కోరుతూ బుధవారం పలువురు మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజెస్ సహా పలువురు వైసీపీ కౌన్సిలర్ లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో లెటర్ అందించినట్టు తెలిసింది. గత కొద్ది నెలలుగా మున్సిపాలిటీ లో చైర్ పర్సన్ మార్పునకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు పుకార్లు హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. దానిలో భాగంగానే తాజాగా 22 మంది వైసీపీ కౌన్సిలర్ల సంతకాలతో కూడిన లెటర్ ను కౌన్సిలర్ లు 22 మంది తీసుకుని జిల్లా కలెక్టర్ ను కలిసి సమర్పించినట్టు తెలిసింది. ఈ సందర్భంగా సామర్లకోట మున్సిపాలిటీ లో చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ ను మార్పు చేసుకునేందుకు బల నిరూపణ కు అనుమతిని ఇవ్వాలని కౌన్సిలర్ లు కలెక్టర్ ను కోరినట్టు తెలిసింది. అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, వైసీపీ కౌన్సిలర్ లు పాగా సురేష్, ఆవాల లక్ష్మీ నారాయణ, యార్లగడ్డ జగదీశ్, నేతల హరిబాబు, వైసీపీ నాయకులు రెడ్నం దొరబాబులు సాయంత్రం మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్యను జిల్లా కలెక్టర్కు అందజేసిన లేఖను అందించారు. ఈ విషయం పై కమిషనర్ ను వివరణ కోరగా మున్సిపాలిటీ లో కౌన్సిల్ సమావేశం లో బల నిరూపణకు గానూ సమావేశం ఏర్పాటుకు కౌన్సిలర్లు 22 మంది సంతకాలతో కోరినట్టు చెప్పారు. కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని కమీషనర్ శ్రీవిద్య చెప్పారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి. ప్రజా సంఘాల డిమాండ్

ప్రజాభూమి, జగ్గంపేట



పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతిపై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం , అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య పి ఓ డబ్ల్యు (స్త్రీ విముక్తి), పిడిఎస్యు (వి) తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు, రంగవల్లి నగర్ లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్త మవుతున్నాయని, అవి సోషల్ మీడియా వేదికగా రోజు రోజుకి పెరుగుతున్నాయని, అవి మతాల మధ్య విద్వేషాలు పెరిగే అవకాశం ఉందన్నారు. సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న నేటికీ దానిమీద స్పష్టత రాకపోవడంతో, కాలయాపనపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై సిట్టింగ్ జడ్జితో నిష్పక్షపాతంగా న్యాయవిచారణ చేపట్టి, వాస్తవాలను బయటపెట్టి ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని, సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను అరికట్టాలని, మతసామరాస్యాన్ని కాపాడాలని, మతోన్మాదాన్ని అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర నాయకులు కొండ దుర్గారావు, జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, పిడిఎస్యు (వి) రాష్ట్ర నాయకులు కడితి సతీష్, ఏపీఆర్సిఎస్ జిల్లా నాయకులు మడికి సత్యం, కర్నాకుల రామలింగేశ్వరరావు, ఎల్లే సత్తిబాబు, డాన్ శ్రీను, జాను, దుర్గ, లక్ష్మి, అర్జున్ తదితరులు నాయకత్వం వహించారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# అంజలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

## మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం



వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను కలిసిన రాజమహేంద్రవరంలో ఆత్మహత్యాయత్నం చేసిన ఫార్మసీ విద్యార్థిని నల్లపు నాగ అంజలి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమార్తె ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వైయస్ జగన్‌ను కోరిన అంజలి తల్లిదండ్రులు అనంతలక్ష్మి, దుర్గారావు అంజలి కుటుంబానికి న్యాయం జరిగేవరకూ పూర్తి అండగా ఉంటామని వైయస్ జగన్ హామీ, అవసరమైన పూర్తి న్యాయ సహాయం అందించనున్నట్లు వారికి భరోసా ఇచ్చారు.మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో వైయస్ జగన్ ను కలిసి తమ కుమార్తె పరిస్థితిని వివరించిన అంజలి తల్లిదండ్రులు, వైయస్ జగన్‌ను కలిసిన వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, అధికార ప్రతినిధి శ్యామల పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సోమువీర్రాజు ప్రమాణస్వీకారానికి తరలి వెళ్లిన అంబెద్కర్ కోనసీమజిల్లా బిజెపి శ్రేణులు





ప్రజాభూమి అమలాపురం

బిజెపి సీనియర్ నేత సోము వీర్రాజు బుధవారం ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేస్తున్నందున అంబే ద్కర్ కోనసీమ జిల్లా నుండి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఉమ్మడి తూర్పు గోదావరిజిల్లా పూర్వపు అధ్యక్షులు యాళ్ల దొరబాబు మోకా సుబ్బా రావు నల్లా పవన్ తరలి వెళ్లగా గోనెమడతల కనకరాజు అయినవిల్లి సత్తిబాబు పొనుగుపాటి శ్రీ నివాస్ గంద్రోతు వీరగోవిందరావు పసుపులేటి మహాలక్ష్మి రావు కొప్పిరెడ్డి విజయ్ అడపా వెంకటరత్నం జి రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు అమరావతికి తరలి వెళ్లారు. ఈసందర్భంగా సోమురాజును ఘనంగా సన్మానించి అభినందించారు.

# ఏరియా ఆసుపత్రిలో టిబి స్కిన్ టెస్ట్ లు

ప్రజాభూమి,రామచంద్రపురం.



క్షయవ్యాధి గ్రస్తుల (టి.బి.) పేషెంట్స్ కుటుంబ సుభ్యులకు వ్యాధి నియంత్రణ నిరోధక చర్యలలో భాగంగా రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ నందు డాక్టర్ ఎస్ . ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆర్ ఎం ఓ డాక్టర్ చక్రదర్ సమక్షంలో సివై టిబి స్కిన్ టెస్టులు 10 మంది నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి.పి. యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపికృష్ణ, పి.పి.యునిట్ సిబ్బంది, రామచంద్రపురం టిబి యూనిట్ ఎస్టీపి లీలా, ఎల్ టి శ్రీనివాస్,ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# ద్రాక్షారామం పంచాయతిని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల ద్రాక్షారామం పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ మేరకు బుధవారం ఆమే మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా ఏర్పడిన గ్రామ సచివాలయాలు ద్వారా ప్రజలందరికీ ఇంటి ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఫలాలను పౌర సేవలను అర్హులందరికీ పారదర్శకంగా అందిం చాలని ఆర్డీవో దేవరకొండ అఖిల గ్రామ సచివాలయ సిబ్బందికి సూచించారు.



మండల పరిధిలోని ద్రాక్షారామం టు గ్రామ సచివాలయా న్ని ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు సిబ్బంది యొక్క హాజరు రికార్డుల నిర్వహణ రిజిస్టర్ల నిర్వహణను స్వయంగా ఆమె పరిశీలించారు. అదేవిధంగా పౌరులకు అందిస్తున్న పౌరసేవలు పూర్తి స్థాయిలో అందు తున్నది లేనిది అనే విషయాలను లబ్ధిదారుల ద్వారా ఆరా తీశారు సచివాలయానికి వివిధ సేవల నిమిత్తం వచ్చే ప్రజానీకంతో స్నేహభా వంతో మర్యాదపూర్వ కంగా వ్యవహరిస్తూ సచివాలయ వ్యవస్థ పనితీరు పట్ల విశ్వస నీయతను పెంపొందిం చాలన్నారు ప్రజలకు అందుబాటులో ఉండి, పౌరులకు అవసరమైన సేవలను సకాలంలోఅం దించాల్సిన బాధ్యత సచివాలయసిబ్బందిపై ఉందన్నారు.సచివాలయ సిబ్బంది విధులను సక్ర మంగా నిర్వహిస్తూప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలుప్రజలకుచేర్చడంతో పాటు ప్రజలకు వ్యవహరించాలన్నారు. పారదర్శకంగా అందించి జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు ఈ సచివాలయ వ్యవస్థ పూర్వపు పంచాయతీ సమితి వ్యవస్థకు అను గుణంగా రూపొందించబ డిందని ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పౌర సేవలను ఇంటిముంగిటే అందించి వ్యవస్థ ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాన్ని ఆమె తనిఖీ చేశారు ముందుగా హాజరు పట్టిని పరిశీలించి వైద్యులు సిబ్బంది సక్రమంగా విధులకు హాజరవుతున్నది లేనిది పరిశీలించారు అదేవి ధంగా సమయ పాలనతో రోగులకు సేవలు అంది స్తున్నది లేనిది రోగుల ద్వారా ఆరా తీశారు .అవుట్ పేషంట్ రిజిస్టర్ లను తనిఖీ చేసి ఎంత మంది రోజువారి రోగులు వైద్య సేవల నిమిత్తం వస్తున్నది పరిశీలించారు. అలాగే ప్రసూతి విభాగం లో నెలవారీగా కాన్పులు ఎన్ని నిర్వహిస్తున్నది రికార్డుల ఆధారంగా తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులైన జ్వరాలు ఇతర వ్యాధుల తీవ్రతను వైద్యులను అడిగి తెలు సుకున్నారు ల్యాబ్ లో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నది లేనిది పరిశీలించారు మందులు విభాగంలో అన్ని మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా లేదా బయటకు వెళ్లి రోగులను తెచ్చుకోమంటున్నది రోగుల ద్వారా ఆరా తీశారు .ఈ సందర్భంగా తనిఖీ అనంతరం ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహణ తీరును మెరుగుపరచాల్సిన అవసరం ఉందని రికార్డుల ఆధారంగా చిన్నపాటి లోపాలను గుర్తించడం జరిగిందని వాటిని సరి చేసుకోవాలని వైద్యాధికారులకు హిత వు పలికారు. అనారో గ్యాలతో వచ్చే రోగులకు సంతృప్తి కొలమానంగా వైద్య సేవలు నిర్వహణ తీరు ఉండాలని ప్రభుత్వం పదేపదే చెబుతుందని ఆ దిశగా వైద్యులు రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె స్పష్టం చేశారు ఈ కార్య క్రమాలలో ఎంపీ డీవో పద్మావతి ఈవో పీఆర్డి సెల్టన్ రాజు సర్పంచ్ అరుణ వైద్యులు డాక్టర్ ప్రసన్న డాక్టర్ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి, అమలాపురం :



భూముల రీ సర్వే ప్రక్రి యను అత్యంత పారద ర్శకంగా రూపొందించాలని అంబేద్కర్ కోన సీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించా రు. బుధవారం అమరా వతి నుండి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎన్ ప్రభాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే పైలట్ గ్రామాలు, రెండవ దశ రి సర్వే కార్యక్రమాల సన్నద్ధత 13 నోటిఫికేషన్ జారీ మొబైల్ యాప్, సర్వే బృందం యాప్ లో లాగిన్ అయ్యే ప్రక్రియ, యాప్ లో బృంద సభ్యులు పపనితీరు తప్పనిసరిగా విజిబుల్ అయ్యే అం శాలు, నీటి తీరువా వ సూళ్లు, ఇత్యాది అంశా లపై సమీక్షించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నీటి తీరువా వసూళ్లు ముమ్మరం చేయాలని ఆదేశించిందని ఆ మేరకు ప్రక్రియను వేగవంతం చేయాల ప్రభుత్వం ఇటీవల రీ సర్వే బృంద సభ్యులతో కూడిన మొబైల్ యాప్ ను రూపొందించిందని ఈ యాప్ లో టీమ్ లో ఉన్న వీఆర్వో గ్రామ మండల సర్వేలు సర్వే డీటీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరి యు సర్వే ఏడి జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ లాగిన్ అవ్వాలని తెలిపారు ప్రతిరోజు ఈ యాప్ ద్వారా సభ్యులు రీ సర్వే ప్రక్రియపై సాధిం చిన పురోగతిని ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షించడం జరుగు తుందన్నారు అదేవిధం గా రీ సర్వే డేటా మరి యు 6 (1) నోటీసులు ఈ యాప్ ద్వారానే సమర్పిం చాలన్నారు రైతుల సమ క్షంలోనే రీసర్వే చేయా లని,సంబంధిత రైతుతో పాటు, చుట్టు ప్రక్కల రైతులను కూడా పిలవా లని సూచించారు. భూముల రీ సర్వే ప్రక్రి యను అత్యంత పారద ర్శకంగా నిబద్ధతతో భవిష్యత్తులో ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా చేపట్టాలన్నారు. భూముల రికార్డులను పరిశీలించారు. సర్వే నంబర్ల ఆధారంగా రైతు వారీగా భూ విస్తీర్ణం పై ఆరా తీశారు. గ్రామంలోని భూముల వివరాలను సమగ్రంగా తెలియజేస్తూ, రీ సర్వే ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెబ్ ల్యాండ్ రికార్డుల ప్రకారం రీ-సర్వే ప్రక్రి యను నిర్వహించాలని సూచించారు. సమగ్రరీసర్వే లెక్కలు పక్కాగా ఉండాలన్నారు చేయాల్సిన పనులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సర్వేలోఎక్కడా ఎలాంటి పొర పాట్లకు తావులేకుండా కార్యక లాపాలు కొనసాగించా లని గ్రౌండ్ ట్రూతింగ్ తర్వాత చేపట్టాల్సిన గ్రామ సభ లు, గ్రౌండ్ వ్యాలిడేషన్ తదితరాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గ నిర్దేశం చేయాలన్నారు రైతులకు ఖచ్చితమైన డేటాతో రికార్డులు అందించేం దుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. లని గ్రామంలోని ప్రతి రైతుకు. సర్వే నిర్వ హణ విషయాల్ని నోటీసు ద్వారా యాప్ ద్వారా తెలియజేయాలని సూచించారు రైతులకు ఏదైనా సర్వే ప్రక్రియపై సందేహాలుంటే క్షేత్రస్థాయి సిబ్బంది నివృత్తి చేయా లన్నారు వారితో సర్వే విషయమై వారికి నివృత్తి చేయాలన్నారు. గ్రామా లలో నిర్వహించే రీసర్వే సర్వే కార్యకలాపాలను ఎప్పటికప్పుడు సంబం ధిత రైతులకు ముంద స్తుగా తెలియజేస్తూ వారి సమక్షంలోనే సర్వే ప్రక్రియ నిర్వహించా లని సూచిం చాలన్నారు ఈ సర్వే తో రైతులకు ఏవిధంగా కచ్చితమైన కొలతలతో మున్ముందు భూ రికా ర్డులు అందుబాటులోకి వస్తాయో రైతులకు వివరించాలన్నారు . రీసర్వే తర్వాత భూ హక్కు పత్రాలు తేడా లే కుండా చూడాలని అధి కారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చి భూముల వర్గీకరణతో భూ రికార్డులను డిజిట్ లైజేషన్,చేయాలన్నారు, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రికార్డుల తయారీలో రెవెన్యూ, అర్బన్ ల్యాండ్ విభాగం, రిజిస్ట్రేషన్ శాఖలు సమన్వయం వహించాలని, అందరి వద్ద ఒకేలాంటి రికార్డు ఉండేలా తగిన జాగ్రత్తలు వహించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పి శ్రీకర్, డి అఖిల కే మాధవి, సర్వే అండ్ ల్యాండ్ రికార్ర్స్ ఏడి కే ప్రభాకర్, ఎస్ డి సి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# శవ రాజకీయాలు మీవా.. మావా?

**నాగాంజలికి న్యాయం జరగాలన్నదే మా తపన**
**ఎమ్మెల్యే ముందుగా ఎందుకు స్పందించలేదు?**
**హెూం మంత్రి ఇప్పటి వరకు పరామర్శించనే లేదు**
**వైసిపి రాష్ట్ర మహిళ నాయకురాలు మార్తి లక్ష్మి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం,




మృత్యు ఒడిలో ప్రాణాలతో పోరాడుతున్న ఫార్మశి విద్యార్థి నాగాంజలికి, వారి కుటుంబానికి న్యాయంగా జరగాలన్న తపనతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, మాజీ ఎంపి మార్గాని భరత్ రామ్‌లు పోరాడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ నాయకురాలు మార్తి లక్ష్మి పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మార్తి లక్ష్మి మాట్లాడుతూ నాగాంజలి కుటుంబానికి అండగా నిలిచి తమ పార్టీ నాయకులు పోరాడుతుంటే శవరాజకీయాలు చేస్తున్నారంటే తెలుగు మహిళలు విమర్శించడం భావ్యం కాదన్నారు. శవరాజ యాలు అంటూ వ్యాఖ్యానిస్తున్నారంటే నాగాంజలి చనిపో యిందనే భావనలో తెలుగు మహిళలు ఉన్నారా అని నిలదీశారు. నాగంజలి ఆత్మహత్యాయత్నానికి ఆదివారం నాడు పాల్పడితే రెండు రోజుల వరకు బయటకు రానివ్వలేదని, తమ నాయకుడు మార్గాని భరత్ ఆసుపత్రి వద్దకు వెళ్ళి ఆందోళనకు దిగితే తప్ప పోలీసు యాత్రాంగం, ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. నగర శాసనసభ్యులు ముందుగానే స్పందించి, చర్యలు ఎందుకు తీసుకోలేదని, నాగాంజలికి న్యాయం చేస్తామని ప్రభుత్వం ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. నాగాంజలి ఆత్మహత్యయత్నం వెనుక ఎన్నో అనుమానాలు ఉన్నాయని, ఇంజక్షన్ ఆమె చేసుకుందా? ఇంకెవరైనా చేశారా అన్నది తెలియాలంటే సిసి పుటేజ్ ఇవ్వాలని తమ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారని, దీనిపై ఎందుకు స్పందించరని, వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఏమి భరోసా ఇచ్చారని ప్రశ్నించారు. బాధితురాలు పక్షాన పోరాడుతున్న భరత్ రామ్‌పై బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదని హితవు పలికారు. వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ విమర్శలు చేయడం భావ్యం కాదన్నారు. కేసులు అనేవి మీపైనా ఉంటాయని, వ్యక్తిగత అంశాలతో విమర్శించే కుసంస్కృతి తమకు లేదన్నారు. నాగాంజలికి జరిగిన అన్యాయాన్ని కలెక్టర్, డీస్పీల దృష్టికి తీసుకువెళ్ళడంతో కారకుడ్కెన దీపక్‌ను అరెస్ట్ చేయడం జరిగిందని, దీపక్‌ను ఎమ్మెల్యే ఏదో దగ్గరుండి అరెస్ట్ చేయించినట్లు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. మహిళలకు అన్యాయం జరిగితే తాట తీస్తామన్న పవన్ కళ్యాణ్ ఈ ఘటనపై ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఇప్పటి వరకు మహిళా హెూం మంత్రి స్పందించకపోవడం శోచనీయమన్నారు. దీపక్‌కు శిక్షపడి, నాగాంజలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుందన్నారు. వైసిపి నాయకురాలు మార్గాని సుశీల మాట్లాడుతూ దీపక్‌ను పోలీస్ కస్టడీలోకి తీసుకుని విచారణ జరిపాలని, నాగాంజలికి ఇంజక్షన్ ఎవరు చేసారో తెల్చాలన్నారు. సిసి పుటేజ్‌ను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. మరో నాయకురాలు కొర్నాని అనుయాదవ్ మాట్లాడుతూ నాగాంజలికి మెరుగైన వైద్యం అందించాలని, వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిసి పుటేజ్‌ను బయట పెట్టాలన్నారు. బాగా చదువుకుని అందివచ్చిన కుమార్తె అచేతనంగా ఆసుపత్రిలో మంచం మీద పడి ఉంటే వారి తల్లిదండ్రుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని, నాగాంజలికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విలేకరుల సమావేశంలో వైసిపి మహిళా నాయకులు అర్సాభట్టు అనంతలక్ష్మి, రమణమ్మ, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దలను గౌరవించలేని విద్య వ్యర్థం

## విద్యార్థులతో వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని, పెద్దలను గౌరవించకుండా ఎంత ఉన్నత చదువులు చదివి అది వ్యర్థమే అని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. బుధవారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లలో ప్రిన్సిపాల్ కార్యలయాలను, విభాగాలను, క్లాస్ రూమ్స్ ను, ల్యాబ్స్ ను వీసీ పరిశీలించారు. యూనివర్సిటీలోని టీచింగ్, నాన్ టీచింగ్ మరియు విద్యార్థుల హాజరు వివరాలు పరిశీలించారు. క్లాస్ రూమ్స్ ను పరిశీలించి విద్యార్థులతో మమేకం అయ్యారు. తాను వీసీ<sup></sup>గా కాకుండా అమ్మలాగ చెబుతున్నానని, వర్క్ ను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ చక్కగా చదువుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ప్రభావంతో తల్లి దండ్రులు, గురువుల మీద జోక్స్ వేయడం, వారి మాటను లెక్కచేయకుండా ప్రవర్తించడం నన్నయ యూనివర్సిటీ విద్యార్థులకు తగదని చెప్పారు. మీ భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే తల్లిదండ్రులను ప్రేమించాలని, వారి మాటకు విధేయత చూపించాలని హితవు పలికారు. మేము ఉన్నత చదువులు చదువుతున్నాం, మాకు టెక్నాలజీ తెలుసు మా పెద్దవాళ్ళకు ఏమి తెలియదు అనే చులకన భావం, పెద్దల మాటను గౌరవించకపోవడం మూరు?ల లక్షణం అన్నారు. అటువంటి వారు ఎంత గొప్ప చదువు చదివిని అది వ్యర్థమే అన్నారు. యూనివర్సిటీలో సీనియర్, జూనియర్ అనే భావనతో ఎవరైన ర్యాంగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని, అందరూ సహెూదర భావంతో చక్కని వాతావరణంలో ఒకే కుటుంబంగా మెలగాలన్నారు. విశ్వవిద్యా లయంలోని అధ్యాపక సిబ్బంది కూడా విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించాలని, ముఖ్యంగా పరీక్షల సమయంలో తల్లిదండ్రులుగా గురువులు ఆదరించాలని సూచించారు.

# పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రజాభూమి అమలాపురం



శ్రీ శిరంగు రంగనాయకమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల భీమనపల్లి నందు సామాన్య శాస్త్ర ఉపాధ్యాయునిగా 30 సంవత్సరములు పని చేసి పదవీ విరమణ చేసిన ముత్యాల నరసింహమూర్తి దంపతులను పాఠశాలప్రధానోపాధ్యాయులునూకల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులుప్రజా ప్రతినిధులు బుధవారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పేయ్యల రాజకుమార్ , ఎంపీటీసీలు దేశం శెట్టి నాగరత్న కుమారి, నాగులాపల్లి శేషవేణి, ఎస్ఎంసి చైర్మన్ గుర్లింక సూర్యనారాయణమూర్తి (చిన్నా) , గ్రామ పెద్దలు పాఠశాల పూర్వ విద్యార్థులు మరియు ఇతర పాఠశాలల నుంచి విచ్చేసిన ఉపాధ్యాయులు ఎంఈఓ సత్తి సత్య కృష్ణ,గొల్లవిల్లి ప్రధానో పాధ్యాయురాలు లంక రాణినరసింహమూర్తి సేవలను కొనియాడారు. వారి సర్వీసులో ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారి అభివృద్ధికి బాటలు వేశారని వారి సేవలు మరువలేవని వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో తులతూగాలని పలువురు కొనియాడారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులు గా కల్వకొలను తాతాజీ , ఏడిద శ్రీను, యాళ్ల బాబి, కల్వకొలను బాబు, పప్పుల శ్రీరామచంద్ర మూర్తి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ అడబాల విజయ శ్రీనివాస్, ముత్యాల నారాయణస్వామి ముత్యాల రామ్మూర్తి కేసనపల్లి సర్పంచ్ ఎనుముల నాగు ఎనుముల వెంకట సూర్యనారాయణ అడబాల శ్రీ ఆంజనేయులు ఆరవ స్వామి నాయుడు, రాయి వెంకటేశ్వరరావు , పిడి కామన్ మధుసూదన్ రావు ప్రసాద్ , నడుంపల్లి పద్మనాభం , శివ నాగరాజు,లక్ష్మీ ,శారదా పూర్ణిమ, పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ ప్రమాణం స్వీకారానికి కాజులూరు బిజెపి శ్రేణులు.

ప్రజాభూమి,కాజులూరు.



రాజ్యసభ సభ్యులుగా ఎంపికైన బిజెపి సీనియర్ నాయకులు జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు ప్రమాణస్వీకారం మహెూత్సవానికి కాజులూరు మండల బిజెపి టీమ్ తరలి వెళ్ళింది, ముందుగా కాజులూరం నుంచి బయలుదేరి రాజమండ్రిలో ఆయన స్వగృహానికి చేరుకుని సోము వీర్రాజు కు శుభాకాంక్షలు తెలియజేసారు . అనంతరం అయిన వెనుక కాన్వాయ్ లో భారీ ర్యాలీలో కాజులూరు మండల టీమ్ కూడా భాగస్వామ్యమై అమరావతి చేరుకున్నారు, అమరావతి చేరుకున్న తర్వాత నూతనంగా ఎమ్మెల్సీ పదవి ప్రమాణస్వీకారం చేయనున్న వీర్రాజుని గజమాలతో బిజెపి నాయకులు సలాది వీరబాబు నేతృత్వంలో ఘనంగా సత్కరించి ప్రమాణం స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాజులూరు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ, జగన్నాథగిరి ఎంపీటీసీ సభ్యురాలు కొప్పన లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు తలాటం అమ్మాజీ, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిలు వాసంశెట్టి రామకృష్ణ, నిమ్మన రాజేష్, మండల ఓబీసీ మోర్చా ఇంచార్జ్ జక్క శ్రీనివాస్, మండల ఎస్సీ మోర్చా ఇంచార్జ్, పినిపే సతీష్ చంద్ర ,,121వ పోలింగ్ బూత్ అధ్యక్షులు పుణ్యమంతుల నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# సీఎం సహాయ నిధి.. పేదలకు వరం

## పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



సీఎం సహాయ నిధి పేదలకు వరం అని పులివెం దుల టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బిటెక్ రవి అన్నారు. బుధవారం పులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అంద జేశారు. ఈ సందర్భం గా బీటెక్ రవి మాట్లా డుతూ ఆరోగ్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులును కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. పులివెందుల నియోజకవర్గానికి 37 మంది లబ్ధిదారులకు 11,73,566/రూపాయలు చెక్కులు రూపంలో అందిం చడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన బిటెక్ రవికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి సంజీవరెడ్డి,టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగునికి పదవీ విరమణ సర్వసాధారణం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణములోని జిల్లా పరిషత్ బాలి కల ఉన్నత పాఠశాల లో డ్రాయింగ్ టీచర్ వేణు గోపాల్ రావ్ పదవీ విరమణ కార్యక్రమం బుధవా రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు సి కే వెంకట్ నాథ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి,శివ మల్లేశ్వర రెడ్డి, రామకృష్ణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సతీష్, విశ్వనాథ్ రెడ్డి,శిరీష, చందన, జ్యోతి, నాగమల్లీశ్వరి, నీరజ తదితరులు పదవి విరమణ చేసిన వేణుగోపాల్ రావు దంప తులను దుశాల్వాతో పులహారాలతో సత్కరించా రు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీచర్లు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కోచింగ్ అడ్మిషన్ లు ప్రారంభం

ప్రజాభూమి పులివెందుల టౌన్




స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే గత 16 సంవత్సరాలు గా పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశ పరీక్షల కొరకు నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ అడ్మిషన్ లు బుధవారం రవణప్ప సత్రం పాఠశాలలో ప్రారంభమ య్యాయి. ఈ అవకా శాన్ని 10 వ తరగతి పరీక్షలు రాసిన గ్రామీణ,పట్టణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సుబ్బారెడ్డి, క్రిష్ణారెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, విజయానందన్ రెడ్డి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమం లో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, గంగా వరప్రతాప్ పాల్గొన్నారు.

# చంద్రబాబు ఒక ముస్లిం ద్రోహి

## -కాంగ్రెస్ నాయకుడు వేలూరు శ్రీనివాస్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల టౌన్



ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లు ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే మోడీ అజెండా అన్నారు.మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ,జనసేన మద్దతు తెలపడం దారుణం గా ఉంది అన్నారు.టీడీపీ సెక్యులర్ ముసుగు దీంతో తొలిగి పోయిందన్నారు. చంద్రబాబు మోసం బయటపడింది అన్నారు.వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని విప్ జారీచేసిన చంద్రబాబు ఒక ముస్లిం ద్రోహి అని ఆయన ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. ముస్లింలకు మేలు జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

# టిడిపి కార్యకర్త నాగిపోగు హృదయరాజ్ ను పరామర్శించిన మండల యువ నాయకుడు కానాల మల్లికార్జున రెడ్డి

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం



బ్రహ్మంగారి మఠం మండలం రేకలకుంట పంచాయతీ టీ.రామపురం గ్రామానికి చెందినటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్త.నాగిపోగు హృదయ రాజ్ బద్వేల్ మండలం కోనసముద్రం గ్రామంలో బావిలో పడి అనుమానస్పదంగా మృతి చెందడంతో.విషయం తెలుసుకున్న టిడిపి మండల యువ నాయకులు,కానాల మల్లికార్జున రెడ్డి, మృతుడి కుటుంబీకులను పరామర్శించి, పార్టీ అన్ని విధాలా మీకు తోడు ఉంటుందని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెరుగు నాగేంద్ర, పుటాల శివ, రాజు సుధాకర్ పాల్గని సంతాపం వ్యక్తం చేశారు.

# ఆలయంలో చోరీ

ప్రజా భూమి ముద్దనూరు




మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో ఉన్న చెన్నకేశవ స్వామి ఆలయంలో చోరీ జరిగింది. అయితే ఈ చోరీలో మైనర్ బాలురు ఉన్నారా? మరి ఎవరైనా ఉన్నారా? అనే సమాచారాన్ని పోలీసులు సేకరిస్తున్నట్టు సమాచారం. అయితే దేవాలయంలో ఇంతవరకు ఎంత మొత్తం చోరీ కాబడింది అనేది సమాచారం లేదు.

# 75 శాతం ప్రైవేట్ ఆస్తి పన్ను వసూలు:

## సామర్లకోట మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య

ప్రజా భూమిసామర్లకోట,



సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు చెందిన 8 కోట్ల 77 లక్షల రూపాయలు ఆస్తిపన్ను బకాయిలు వసూలు కావలసి ఉండగా మార్చి 31వ తేదీ నాటికి 4 కోట్ల 37 లక్షల రూపాయలు వసూలుచేసి 50 శాతం వసూళ్లు సాధించినట్లు సామర్లకోట మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య చెప్పారు. బుధవారం సాయంత్రం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్తులకు సంబంధించి ఐదుకోట్ల ఏడు లక్షల రూపాయలు వసూలు కావలసి ఉండగా మూడు కోట్ల 81 లక్షల రూపాయలు వసూలుచేసి 75 శాతం జరిగినట్లు చెప్పారు.

# మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం లో పాల్గొన్న జడ్పి చైర్మెన్ ముత్యాల రామగోవింద్ రెడ్డి

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం



బ్రహ్మంగారి మఠం మండల వాసి జడ్పీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా తన సొంత మండలమైన బ్రహ్మంగారిమఠంలో జడ్పీ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి పర్యటించారు. ఎంపీపీ వీరనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి జడ్పీ చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఎంపీపీ వీర నారాయణరెడ్డి, ఎంపీడీవో వెంగమునిరెడ్డి, తహసిల్దార్ దామోదర్ రెడ్డి లు జడ్పీ చైర్మన్ కు ఘన స్వాగతం పలికి పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ముందుగా జడ్పీ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి జగద్గురు శ్రీ మద్వి రాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి మరియు జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకు న్నారు. ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ , మేనేజర్ ఈశ్వరా చారి జడ్పీ చైర్మన్‌కు ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. సర్పం చులు, ఎంపీటీసీలు , అధికారులు అభిమానులు కూడా జడ్పీ చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా జడ్పీ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి మాట్లాడుతూ తన సొంత మండలం అయిన బ్రహ్మం గారిమఠం మండలంలో జన్మించడం పూర్వజన్మ సుకృతమని. జిల్లా పరిషత్ నిధుల్లో అధిక భాగం నా సొంత మండలమైన బ్రహ్మంగారి మఠానికి కేటాయి స్తానని తెలిపారు. వైస్సార్ పార్టీ ఎంపీటీసీలు, సర్పం చులు, నాయకులు,కార్యకర్తలు అభిమానుల నడుమ రామగోవింద్ రెడ్డి ని జడ్పీ ఛైర్మెన్ గా ఎన్నికైనందున కేక్ కట్టింగ్ చేసి ఘనంగా అభినందనలు తిలిపారు.



# సగిలేరు గురుకుల పాఠశాలను యధావిధిగా కొనసాగించాలి

## తోట్లపల్లి బాలుర గురుకుల పాఠశాలను ప్రారంభించాలి ఎస్ యఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు,రాహుల్

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం




కడప జిల్లాలోని పోరుమామిళ్ల, కలిసపాడు, బి,కోడూరు మండలాలకు ఆధారంగా ఉండే సాగిలేరు గురుకుల పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని, బ్రహ్మంగారిలోని మఠం తోట్లపల్లి బాలుర గురుకుల పాఠశాలను ప్రారంభించాలని, రాష్ట్ర గురుకుల పాఠశాల కార్యదర్శి ,ప్రసన్న వెంకటేష్ గారికి ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి వారితో కలిసి మాట్లాడటం జరిగింది, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు,రాహుల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రంపల్లి, అజయ్ మాట్లాడుతూ, కడప జిల్లాలోని పోరుమామిళ్ల, కలసపాడు, బి,కోడూరు, మండలాలకు ఆధారంగా ఉండే సగిలేరు గురుకుల పాఠశాలను మౌలిక సదుపాయాలు, మరమ్మత్తులు పూర్తి చేసి పాఠశాలను యధావిధిగా నిర్వహించి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని, చుట్టుపక్క ప్రాంతాల విద్యార్థులు ఆ పాఠశాల పై ఆధారపడి ఉన్నారని, ఎంతోమంది అక్కడ చదువుకునే గొప్పవారు అయ్యారని, విద్యార్థులను విద్య నుండి దూరం చేసే విధంగా చేయకూడదని, కాబట్టి యధావిధిగా గురుకుల పాఠశాలను నిర్వహించాలని, అదేవిధంగా బ్రహ్మంగారిమఠంలోని తోట్లపల్లి బాలుర గురుకుల పాఠశాలలో భవనాలు, హాస్టల్, భోజనశాల, తరగతి గదులు వంటివి విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయి, ఇప్పటికీ గురుకుల పాఠశాల పూర్తయ్యాయి 1 సంవత్సరం పైన అయినప్పటికీ ఇంతవరకు ప్రారంభించకపోవడం చాలా దారుణమని,కావున పాఠశాల స్టాఫ్,అడ్మిషన్లు ఏర్పాటు చేయాలని, బ్రహ్మంగారిమఠం చుట్టుపక్కన ప్రాంతాల వారి విద్యార్థులు విద్యను అభ్యసించే విధంగా చేయాలని, వారితో మాట్లాడడం జరిగింది రాష్ట్ర గురుకుల పాఠశాల కార్యదర్శి ,ప్రసన్న గారు మా యొక్క డిమాండ్ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు, కావున మా డిమాండ్లను అమలు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ యఫ్ ఐ) గా కోరుతున్నాం, లేనిపక్షంలో ఎస్ యఫ్ ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేస్తున్నాను, ఈ కార్యక్రమంలో హర్షత్ పాల్గొన్నారు,

# కొత్త ఆపరేటర్లందరికి పాత ఆపరేటర్ తో సమానంగా జీతాలు ఇవ్వాలి

## ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉన్న వాచ్మెన్ అందరికీ స్కిల్ చేసి స్కిల్ వేతనం మరియు పైఎయిడ్ హాలిడేస్ ఇవ్వాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల:

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అనుబంధం స్టేట్ కమిటీ పిలుపుమేరకు ఈరోజు పోరుమామిళ్ళ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీస్ వద్ద తిరుపతి ధర్నా కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రాన్స్కో డిస్కం జెన్కోలో పనిచేస్తున్నటువంటి 23,500 మంది విద్యుత్ కార్మికులకు 2022 పిఆర్సి అరియర్స్ ఇంతవరకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ఉన్నారు. ఈ ప్రభుత్వమైనా గత ప్రభుత్వం చేసిన ఒప్పందాన్ని అమలు చేయాలని కార్మికులు కోరుకుంటున్నారు అలాగే కొత్త ఆపరేటర్లందరికి 2019 నుండి 2024 వరకు చేరిన ప్రతి ఒక్కరికి పాత ఆపరేటర్ తో సమానంగా జీతాలు ఇవ్వాలి ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఉన్న ఐటిఐ విద్యార్హత ఉన్న వాచ్మెన్ అందరికీ స్కిల్ చేసి స్కిల్ వేతనం వేతనం అమలు చేయాలని ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్మెన్ నియమించాలని నైట్ వాచ్మెన్ నియమించకపోతే కార్మికునికి ఏదైనా జరిగినా ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుందని అలాగే డిపార్ట్మెంట్ ఎక్విప్మెంట్ డ్యామేజ్ అయితే కోట్ల రూపాయలు నష్టం జరుగుతుందని ప్రభుత్వం దీన్ని గమనించి ఉన్నతాధికారులు దీని పరిగణలోకి తీసుకొని వెంటనే నైట్ వాచ్ మీద నియమించాలని కోరుతున్నాము. ఏప్రిల్ 7వ తేదీన జరిగే తిరుపతి ఎస్పీడీసీఎల్ ధర్నా జిల్లాలోని విద్యుత్ కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ యునైటెడ్ ఎలక్ట్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మైదుకూరు డివిజన్ కార్యదర్శి పి సి కొండయ్య జిల్లా నాయకులు నౌషాద్ నబీ, సబ్ డివిజన్ నాయకులు గిరి బ్రహ్మం. . బాలాజీ.ఖాజా. గోపి రంగస్వామి ఆదిలక్ష్మి సలోమి చెన్నారెడ్డి చంద్ర బాలయ్య బాలరాజు ఇబ్రహీం అంకిరెడ్డి. రమేష్ తిరుమలయ్య జయరాంపాల్గొన్నారు.



# శాసనమండలి సభ్యులు నాగబాబు కు శుభాకాంక్షలు

## - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ సోదరుడు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు బుధవారం శాసనమండలి సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల పులివెందుల జనసేన పార్టీ నాయకులు డా దాసరి రవిశంకర్ హర్షం వ్యక్తం చేశారు. శాసన మండలి సభ్యులుగా నాగబాబు ఎన్నిక కావడం పట్ల జన సైనికులు ఆనందోత్సహాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నాగబాబు కు శుభాకాంక్షలు తెలుపుతూ వేంపల్లి లోని తన కార్యాలయం లో దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. నాగబాబు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పులివెందుల జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు పాల్గొన్నారు.

# టీడీపీ, వైసీపీ పార్టీలు రాష్ట్రానికి రాహు, కేతువులు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి

ప్రజాభూమి, కడప



టీడీపీ, వైసీపీ పార్టీలు రాష్ట్రానికి రాహు, కేతువులా తయారయ్యాయని తులసిరెడ్డి మండిపడ్డారు. బుధవారం పీలేరు, మదన పల్లి,రాయచోటి కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమశేఖర్ రెడ్డి,సింగం రామకృష్ణా రెడ్డి,చెన్న కృష్ణ వేంపల్లి లో తులసి రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ నియోజక వర్గాలలో వున్న ప్రజా సమస్యల గురించి, రాజకీయ పరిస్థితుల గురించి తులసిరెడ్డి కి వివరించారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ వైకాపా, టిడిపి లు రాష్ట్రానికి రాహు కేతువులుగా దాపురించాయని, దొందూ దొందే అని తులసి రెడ్డి మండిపడ్డారు. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం యువతను నమ్మించి మోసగించిందని, తల్లికి వందనం ఇంతవరకు అమలు కాకపోవడం శోచనీయమన్నారు .అన్న దాత సుఖీ భవ పథకం అన్న దాత దుఃఖీ భవ పథకం గా తయారయింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. ఆడ బిడ్డ నిధి పథకం అడ్రస్ లేదు. యస్సీ, ఎస్టీ, బీసీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ మాటే మరిచింది. వైకాపా ప్రభుత్వం కంటే ఎక్కువ అప్పు చేస్తోంది. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15485 కోట్ల రూపాయల అదనపు భారం మోపిందని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. నిరాశా నిస్పృహలకు లోనూ కాకుండా రెట్టించిన ఉత్సాహంతో కాంగ్రెస్ శ్రేణులు ముందుకు సాగాలని తులసి రెడ్డి పిలుపు నిచ్చారు .

# నిరుద్యోగుల పక్షాన డివైఎఫ్ఐ ర్యాలీ నిరసన

ప్రజాభూమి, కడప

రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదని, పరీక్షల తేదీ ప్రకటించకుంటే నిరుద్యోగుల పక్షాన డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో విజయవాడకి పిలుపునిస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం.చిన్ని, వీరనాల శివకుమార్ వెల్లడించారు. కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల తేదీ ప్రకటించాలని కోరుతూ బుధవారం కడప లో నిరుద్యోగుల తో కలిసి మహావీర్ సర్కిల్ నుంచి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. అనంతరం జయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల కూటమి ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అభ్యర్థులకు అరచేయిలో వైకుంఠం చూపిస్తుందన్నారు. 2022 లో ఇచ్చిన నోటిఫికేషన్ కు ఇంతవరకు కానిస్టేబుల్ పరీక్షలు నిర్వహించి పోస్టులు భర్తీ చేయలేదని అన్నారు. యువగలంలో నారా లోకేష్ అధికారం లోకి వచ్చిన 6 నెలలలో కోర్టు కేసులు క్లియర్ చేసి పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న ఇంతవరకు అతీగతీ లేదన్నారు. మాది మంచి ప్రభుత్వమని కార్యక్రమాలు చేసుకోవడం కాదని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చినప్పుడే మంచి ప్రభుత్వం అవుతుందని చెప్పారు. లేకుంటే ముంచే ప్రభుత్వం అవుతుందని విమర్శించారు. తమ స్వలాభం కోసం సొంత ప్రయోజనాల కోసం కోట్లు ఖర్చుపెట్టి సుప్రీం కోర్టులో లాయర్ ఖర్చు పెట్టుకుని కేసులు వాయిదా తీసుకుంటారు కానీ నిరుద్యోగులకు సుప్రీం కోర్టులో కేసులు మాత్రం లాయర్ ని పెట్టి కేసు పరిష్కారం చూపే చర్యలు మాత్రం చేపట్టారు. ఇది ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. తక్షణమే సుప్రీం కోర్టులో ఉన్న కేసులు పరిష్కరించి పాత పద్ధతిలో రిజర్వేషన్ నిర్వహించి కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి చలో విజయవాడ సైతం పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నరసింహులు, నగర కార్యదర్శి విజయ్, సహాయ కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వంశీ, విద్యుత్ రామకృష్ణ, నిరుద్యోగ అభ్యర్థులు ఉదయ్ కుమార్, నాగార్జున, అంజి,శేఖర్, సాయి సాయిరాం పాల్గొన్నారు.

ప్రజాభూమి



## వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకించినందుకు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు మైనార్టీ నాయకుడు సయ్యద్ గౌస్ మోహిద్దీన్



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం అవసరమైతే తాను ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొనేందుకైనా జగన్ సిద్ధంగా ఉన్నారు. కానీ తన ప్రధానమైన ఓటు బ్యాంకు ముస్లిం, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీలకు నష్టం జరుగుతుంటే చూస్తూ ఉండలేనని,ఈరోజు చెప్పకనే చెప్పారు. ధైర్యంగా తన ఎంపీల చేత వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయిస్తున్నారు. ముస్లింలు కొన్ని దశాబ్దాలుగా వైయస్,జగన్ పక్షాన నిలిచినందుకు జగన్ ఈ రోజు కీలక సమయంలో ముస్లింలకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన సోము వీర్రాజుకి అభినందనలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యులు, పెద్దలు సోము వీర్రాజుని విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం నందు కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా సౌమ్యుడు, ముందుచూపు కలిగిన సోము వీర్రాజు ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అయి.. ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పలువురు బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు.

## క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారు - డి వై ఈ ఓ పద్మప్రియ

ప్రజా భూమి,లేపాక్షి:




మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు అధ్యక్షతన పాఠశాల దినోత్సవంతో పాటు క్రీడా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డివైఈవో పద్మప్రియ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. విద్యార్థిని క్రమశిక్షణలో ఉంచుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై కూడా ఉన్నారు. ఉన్నత చదువులు చదివితే ఉత్తమ వ్యక్తిగా గుర్తింపబడతారని ఆమె పేర్కొన్నారు. ఎంఈఓ నాగరాజు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించి చక్కగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థి చదువులో ఉపాధ్యాయుడి బాధ్యత కూడా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ నరసింహమూర్తి, సర్పంచ్ అశ్వర్థ నారాయణ, గ్రామ పెద్దలు ప్రభాకర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు.




### పట్టణ టిడిపి నాయకుడు నందం శేఖర్

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీలకు రుణాల మంజూరుకు అవకాశం కల్పించిన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు అని మార్కాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు నందం శేఖర్ బుధువారం న ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా నందం శేఖర్ మాట్లాడుతు ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీలను ఆదుకోవడానికి ప్రభుత్వం రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ రుణాలు వారి ఆర్థిక చేయూత కు అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ రుణాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఇటువంటి మంచి ప్రభుత్వానికి అందరూ సహకరించాలని తెలిపారు.

## అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాభూమిరాజమహేంద్రవరం :



అర్హులందరికీ కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం కసరత్తులు ప్రారంభించిందని, అందుకు గత కొన్ని రోజులుగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గతంలో వైకాపా వింత నిర్ణయాలు... నిబంధనల కారణంగా అర్హులైనా రేషన్ కార్డులు లేకపోవడంతో అనేక మంది ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను పొందలేకపోయారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన లోటుపాట్లను వెలికితీసి అర్హులైన లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని నిర్ణయించిందని, సమగ్రంగా పరిశీలించిన తర్వాత మాత్రమే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

ఏటీఎం కార్డు సైజులోనే...

కొత్త రేషన్ కార్డులను కూడా పూర్తిగా మార్చేయాలని నిర్ణయించిందని, ఇప్పటి వరకూ ఉన్న రేషన్ కార్డుల స్థానంలో కొత్త రేషన్ కార్డుల సైజును కూడా తగ్గించనుందని పేర్కొన్నారు. ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నారని, ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు అధికార యంత్రాంగా చర్యలు చేపట్టిందన్నారు. కాగా కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యులను చేర్చడంతో పాటు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇవ్వనున్నారని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని, గత ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు.

## రెవెన్యూ సదస్సుల అర్జీలకు పరిష్కారం ఎప్పుడు ?పైకం అందితేనే పరిష్కరిస్తారా !

ప్రజాభూమి, రామచంద్రపురం

రాష్ట్రంలోని రైతులు, ప్రజల రెవెన్యూ సమస్యలపై ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామంలో నిర్వహించిన రైతు సదస్సుల పరిష్కార వేదికలో అందించిన అర్జీలకు పరిష్కారం ఎప్పుడో తెలియక తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ నిత్యం తిరుగుతున్న బాధితులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారులు. రామచంద్రపురం మండలంలోని అన్ని పంచాయతీల్లో 234 అర్జీలు రాగా వాటిలో 90% పరిష్కరిస్తామని చెప్పుకుంటున్న రెవెన్యూ అధికారులు దాదాపు 100కు పైగా చేయలేమని, మిగతావి అసంపూర్తిగా పూర్తి చేసినవి, మిగిలినవి ఇంతవరకు పరిశీలించకుండా ఉన్నవి ఈ విధంగా ఉంది రెవిన్యూ అధికారుల తీరు అని ప్రతినిత్యం కార్యాలయం చుట్టూ తిరుగుతున్న రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా రెవెన్యూ అధికారులు అధికార పార్టీ నాయకులు తెలియపరిచిన వాటిని పరిష్కరించేందుకే ముగ్గు చూపుతున్నారు. కొంతమంది రైతుల సమస్యలు పరిష్కారానికి పైకం ఇస్తే పనిచేస్తామనే రీతిలో వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల సమస్యల కోసం నిర్వహించిన



రైతు సదస్సు పరిష్కార వేదికను అధికారులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని మండల ప్రజలు వాపోతున్నారు. మండల అధికారుల తీరుపై ముకుమ్మడిగా రైతులు కలెక్టర్ వారిని కలిసేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సందర్భంలో మండలంలో భూకబ్జాలు, మైనింగ్, ఇసుక మాఫియా వారి దగ్గర నుంచి రెవెన్యూ అధికారులకు భారీ మొత్తంలో ఉడుపులు అందుతున్నాయని, ఈ విషయంలోనే కొద్దిరోజుల క్రితం మండల ఎస్పైని కూడా ఏఆర్ కు పంపారని, మండల రెవెన్యూ కార్యాలయంలో తప్పనిసరిగా అవినీతి నిరోధక చట్టం వారు దృష్టి సారించాలని రైతులు కోరుకుంటున్నారు.

## భక్తుల కొంగు బంగారం సూగూరు ఆంజనేయస్వామి

### -5 నుండి శ్రీరామనవమి ఉత్సవాలు
### -6న కళ్యాణోత్సవం, లంకా దహనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజుల్లుతున్నారు ఆంజనేయుడు. ఈ ప్రాంత భక్తులు కోరిన కోర్కెలు తీర్చుతూ నిజ దైవంగా దర్శనమిస్తున్నారు. హిందూపురం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న 11 ఎకరాల విశాల మైదానంలో సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయం ఉంది. ఆంజనేయస్వామి వందేళ్ళ చరిత్రతో విరాజుల్లుతూ భక్తుల కొంగు బంగారంగా పేరు ప్రఖ్యాతులు గావించి భక్తులకు దర్శనమిస్తున్నారు. దేవాలయంలో ఉన్న మూలవిరాట్ను 14వ శతాబ్దంలో విజయనగర రాజుల గురువు వ్యాస రాయలు ప్రతిష్ఠించినట్లు ప్రతీతి. అప్పటి కాలంలో ప్రజలకు విపత్కర పరిస్థితులు ఏర్పడితే దాన్ని అధిగమించడానికి విజయనగర రాజులు ఏకకాలంలో ప్రతిష్ఠించిన ఆంజనేయస్వామి విగ్రహాలలో ఈ విగ్రహం కూడా ఒకటిగా ఇక్కడ చరిత్ర చెబుతోంది. ఈ మూల విరాట్ గధ, శంకు, చక్రం కలిగి ఉంది. ఈ ఆలయానికి మరో చరిత్ర కూడా ఉంది. 1923లో సూగూరు గ్రామం మీదుగా పెన్నా నదికి సూరయ్య శెట్టి, భక్తులు మాఘ మాసంలో భాగస్నానాలకు వెళుతున్న సమయంలో ఒకరోజు సూగూరు ఊరి బయట ఉన్న వేప చెట్టు వద్ద ఉన్న పుట్ట నుంచి మనుష్య వ్యాఖ్యలు వినిపించాయి. అదే విధంగా అందులో సూరయ్య శెట్టి వద్ద గుమాస్తాగా పనిచేస్తున్న లక్ష్మణరావుకు స్వప్నంలో సూగూరు వేపచెట్టు వద్ద ఉన్న పుట్టను తవ్వితే ఆంజనేయస్వామి విగ్రహం కనిపిస్తుందని మాటలు వినిపించాయి. అదే తరహా స్వప్నం కూడా సూరయ్య శెట్టికి వచ్చినట్లు పరస్పరం చర్చించుకున్నారు. దీంతో ఇరువురికి ఒకే రీతిలో స్వప్నం రావడంతో ఆశ్చర్యచకితులై పుట్టను తవమని భగవంతుడు ఆజ్ఞాపించినట్లు భావించారు. గ్రామంలోని మిత్రులు, పెద్దలకు వివరించి పుట్టను తవ్వడానికి సన్నాహాలు ప్రారంభించారు. పుట్టను తవ్వగానే సాక్షాత్తు ఆంజనేయస్వామి దివ్య సుందర విగ్రహం



కనిపించింది. సురేష్ శెట్టి కాశీ క్షేత్రానికి వెళ్లాలనుకున్నాడు. అయితే భక్తి కోసం ముక్తి కోసం కాశీకి వెళ్లాల్సిన అవసరం లేదు, నాకు ఒక దేవాలయాన్ని నిర్మిస్తే రెండు నీకు లభిస్తాయని స్వామి కలలో కనిపించి ఆయనకు చెప్పడంతో తన ప్రయాణాన్ని రద్దు చేసుకొని సూగూరు ఆంజనేయ స్వామికి గర్భాలయం బయట మంటపాన్ని నిర్మించారు. 1959లో అప్పటి ప్రభుత్వం సూగూరు ప్రాంతంలో భూమిని వేలం వేయడంతో ఆ సమయంలో సూర్య శెట్టి మనవడు కృష్ణయ్య శెట్టి 11 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఆలయానికి దానం చేశారు. కొంతకాలం ఆంజనేయ స్వామి వైభవం మరుగున పడినప్పటికీ అనంతరం స్వామి మహిమ నలువైపులా వ్యాపించడంతో ఆలయం దినదినాభివృద్ధి చెందింది. ప్రతి ఏటా శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించడం దేవాలయంలో ఆనవాయితీగా కొనసాగుతోంది. ఉత్సవాలను తిలకించడానికి ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు.

### 5 నుండి శ్రీరామనవమి ఉత్సవాలు

హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన సూగూరు ఆంజనేయస్వామి దేవాలయంలో ఈనెల 5వ తేదీ నుండి శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి నరసింహారావు తెలిపారు. 5వ తేదీ ఉదయం ఆకు పూజ, అభిషేకాలు, నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 6వ తేదీ అభిషేకాలు, సహకార ఉత్సవం, ఉదయం 10 గంటలకు సీతారాముల కళ్యాణోత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు రథోత్సవం, సాయంత్రం నాలుగు గంటలకు ఉట్ల పరష నిర్వహిస్తారన్నారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు లంకాదహనం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఏడవ తేదీ అభిషేకాలు, ప్రాకారోత్సవం, వసంతోత్సవం, సీతారాముల పట్టాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆయా పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## నాణ్యమైన విద్య అందించాలి: కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని పామర్రు, పెదపారుపూడి, గుడివాడ, గుడ్లవల్లేరు, కృత్తివెన్ను,బంటుమిల్లి మండలాలలో సుడిగాలి పర్యటన చేసి మండల పరిషత్ పాఠశాలల పరిధిలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశాన్ని వివరించారు.

తొలుత జిల్లా కలెక్టర్ పామర్రు మండలంలోని అరండల్ పేట-1,2 , కొత్తపేట, నడిచెరువు, పెదమద్దాలి, అంబేద్కర్ కాలనీ, పెదపారుపూడి మండలంలోని మహేశ్వరాపురం, భూషణం గుల్ల గ్రామాల్లోనిమండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, ఫౌండేషన్ ప్లస్ బాలుర బాలికల పాఠశాలలను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తో కలిసి పరిశీలించారు.

అనంతరం గుడివాడ నియోజకవర్గంలోని గుడివాడ మండలం తట్టివర్రు, గుడ్లవల్లేరు మండలం లోని చంద్రాల సింగలూరు గ్రామం, కృత్తివెన్ను మండలం చిన పాండ్రాక,కెవిఆర్ నగర్ బంటుమిల్లి మండలం తుమ్మిడి, ఆర్జావానిగూడెం, కామాక్షి పురం గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి అక్కడ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. వారిలో ఉన్న అపోహలను తొలగించేందుకు కృషి చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా ప్రాథమిక పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేపట్టిందన్నారు. జిల్లా కలెక్టర్ గా కాకుండా ఒక కుటుంబ సభ్యునిగా వచ్చి మార్పుల వలన కలిగే ప్రయోజనాలు తెలియజేస్తున్నానన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు.

ప్రస్తుత విధానంలో ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు అన్ని తరగతులకు పాఠాలు చెప్పడం జరుగుతుందని అది విద్యార్థులకు భారమయ్యే అవకాశం ఉందన్నారు.

అదే గనుక ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండటం వలన ఎంతో మేలు జరుగుతుందని, బాగా చదువుకొని మంచి జ్ఞానం సంపాదించుకునే అవకాశం ఉందన్నారు. తద్వారా విద్యార్థులకు చదువులో గట్టి పునాది ఏర్పడుతుందన్నారు. పునాది సరిగా లేకపోతే ఉన్నత తరగతులకు వెళ్లే సమయంలో చాలా ఇబ్బందులు పడతారన్నారు. ఒక పాఠశాల నుండి ఇంకొక పాఠశాలకు తరగతులు మార్చినప్పుడు విద్యార్థులు వెళ్లేందుకోసం రవాణా ఖర్చుల కింద ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి నెలకు 500 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో తట్టుకొని ముందుకెళ్లాలంటే ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను అందిపుచ్చుకొని అందరూ సహకరించాలన్నారు. తల్లిదండ్రులందరూ ఈ విషయమై ఒకసారి మరల ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు.

కొన్నిచోట్ల భవనాలు సరిగా లేక పెచ్చులూడే ప్రమాదం ఉందని మరి కొన్నిచోట్ల ప్రత్యేక గదులు లేవని పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ పరిస్థితిలో ప్రభుత్వం కల్పించే సమీపంలోని ఇతర పాఠశాలలకు తమ పిల్లలను పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



కొన్ని పాఠశాలల్లో చదువు రాక పదవ తరగతి పాస్ కాలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేందుకు విద్యార్థులు తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. జిల్లాలో 1700 పాఠశాలలు ఉన్నప్పటికీ వారి పాఠశాల కి అదే పనిగా ఎందుకు వచ్చినట్లు ఒకసారి ఆలోచించాలన్నారు. ఏది ఏమైనప్పటికీ తల్లిదండ్రుల నిర్ణయం మేరకే పాఠశాల తరగతులు మార్చడం జరుగుతుందని, వారి అంగీకారం లేకుంటే తరగతులు మార్చడం జరగదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్నట్లుగానే యధావిధిగా తరగతులు కొనసాగుతాయన్నారు.ఈ సందర్భంగా పామర్రులోని ఫౌండేషన్ ప్లస్ బాలుర పాఠశాల ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మురికి కాలువలు గుర్రపు డెక్కతో నుండి దుర్వాసన వస్తూ ఉండటంతో జిల్లా కలెక్టర్ వెంటనే గ్రామపంచాయతీ ఈవోకు కాలువలు సరిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ కాలువ గుడివాడు-పామర్రు అండర్ పాస్ జాతీయ రహదారిలో భాగంగా అనుసంధానమై ఉండటంతో నీళ్లు నిలిచి ఉన్నాయని ఈవో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత జాతీయ రహదారి అధికారికి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ విద్యా విధానంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఐదో తరగతి వరకు ఇద్దరు ఉపాధ్యాయులతో చదువు మామూలుగా ఉంటుందని అదే కనుక 5 మంది ఉపాధ్యాయులు ఉండడం వలన ఆదర్శవంతమైన పాఠశాల గా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉందన్నారు. అంతే కాకుండా విద్యతో పాటు నీతి కథలు, ఆటలు తదితర ఎన్నో వినూత్న విద్య కార్యక్రమాలు అమలు చేయుటకు వీలుంటుందన్నారు. ఒక్కో సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉండడం వలన విద్యార్థులు చాలా బాగా చదువు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలను తల్లిదండ్రులు బాగా అర్థం చేసుకొని ప్రభుత్వ నిర్ణయానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసుకోకుండా నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు.అనంతరం వారు మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట ఉన్న గంగానమ్మ చెరువును పరిశీలించి చుట్టూ ఉన్న పిచ్చి చెట్లను, తుంగను వెంటనే తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ అధికారులకు సూచించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి పివిజె రామారావు, గుడివాడ ఆర్డిఓ బాల సుబ్రహ్మణ్యం, ఉపవిద్యాధికారి పద్మారాణి, ఎంఈఓ లు పద్మవాణి , శ్రీనివాసు, బాల త్రిపుర సుందరి, ఉపాధ్యాయురాలు మృదుల, తదితర అధికారులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677